


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 221 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల గురువారం 16 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 221 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA THU 16 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి
- అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగం గా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్

మిగతా 2లో



## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్
- హార్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన
- హార్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి
- చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబో మని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన

మిగతా 2లో



## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి...

### సూచనలు, సలహాలు స్వీకరణ

- ఏపీలో క్రీడాభివృద్ధికి పలు సూచనలు, సలహాలు
- పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలన్న పీవీ సింధు
- వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించాలని మిథాలీ రాజ్ సూచన
- క్రీడాకారులకు ప్రత్యేక కరిక్యులమ్ పరిశీలించాలన్న మల్లేశ్వరిం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరుపతిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని క్రీడాకారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ

మిగతా 2లో



## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఆదిచుం చనగిరి మఠాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 పనుల గురించి మోదీ హామీ తీసుకున్నారు. "మీ నుంచి నాకు తొమ్మిది హామీలు కావాలి. వికసిత్ కర్ణాటక కో సం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి.

మిగతా 2లో

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

### చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

- ఏపీ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోతుందన్న షర్మిల
- డీలిమిటేషన్ ను చంద్రబాబు వ్యతిరేకించాలని విన్నపం
- దీనిపై చర్చించేందుకు ఒకరోజు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పలుడు చేయాలని సూచన

మిగతా 2లో



## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...


### పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు

- పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు
- పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య
- గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య



పెన్ పవర్ డెస్క్:పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో

మిగతా 2లో



## రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

### ఆకివీడు ఆలయంపై రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు

- అన్ని రకాల అనుమతులతో ఆకివీడు రామాలయాన్ని వైభవంగా నిర్మిస్తామన్న రఘురామ
- ఇక్కడ పురాతన రామాలయం ఉందనే విషయం తనకు సాక్షి ద్వారానే తెలిసిందని వెల్లడి
- కల్వరి టెంపుల్ వంటి వారు ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని ఆరోపణ

మిగతా 2లో

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

### 12 మంది పరిస్థితి విషమం

- సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు
- డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు

మిగతా 2లో

## దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

### పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- పోలీసు వ్యవస్థ దిగజారడం శోచనీయమన్న పేర్ని నాని
- జగన్ చుట్టూ ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపాటు
- పర్యవసనాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టుపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నేతల కళ్లలో ఆనందం కోసం పోలీసు వ్యవస్థను ఇంతలా దిగజార్చడం శోచనీ యమని మండిపడ్డారు. పూడి శ్రీహరి ఏమైనా నేరాలు చేశారా? అని ప్రశ్నించిన నాని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనుకుంటే బహిరంగంగా అరెస్ట్ చేయాలి కానీ, దొంగతనంగా ఎత్తుకెళ్లడం ఏంటని నిలదీశారు. విలేకరి స్థాయి నుంచి

మిగతా 2లో

## మళ్లీ తోక జాడిస్తున్న పాక్...

### భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ
- భారత్‌లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్‌కు అదును
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

పెన్ పవర్ డెస్క్:జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టిం చేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపిం ది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచి స్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీ య సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యా డ్‌లను



మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# మహిళా రిజర్వేషన్లు..
# రాజకీయ లబ్ధి కోసం బిజెపి ఎత్తుగడ

మహిళలకు చట్టసభలలో మూడో వంతు స్థానాలను రిజర్వ్ చేయటం కోసం ఆమోదించిన చట్టం తక్షణ అమలుకు అవసరమైన సవరణల కోసం ప్రధాని నరేంద్ర మోడీ హడావిడి చేస్తున్నారు. ఈ నెల 16-18 తేదీలలో పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ చట్ట సవరణలను ఆమోదించటానికి సహకరించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. దేశంలోని ముఖ్యమైన ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్న వేళ, మహిళలను ప్రలోభ పెట్టి, రాజకీయ ప్రయోజనం పొందటం లక్ష్యంగా మోడీ ఈ చర్చను ముందుకు తీసుకొచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్లమెంటు సమావేశాలను వాయిదా వేయాలని, ఆ తర్వాత మొదట అఖిలపక్ష సమావేశం జరిపి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న విజ్ఞప్తులు ప్రభుత్వ చెవికెక్కటం లేదు. చట్టసభలలో మూడో వంతు స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయాలన్న బిల్లును 2023 సెప్టెంబరులో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. నారీ శక్తి విధాన్ అధినియం బిల్లుకు పార్లమెటులో 454 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. రాజ్యసభ ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించటంతో చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, ఢిల్లీ శాసనసభలో 33 శాతం స్థానాలు మహిళలకు రిజర్వు చేయబడతాయి. రిజర్వేషన్లు 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఆమోదించిన తర్వాత సేకరించిన జనాభా లెక్కల ప్రాతిపదికగా లోక్‌సభ, శాసనసభల స్థానాలను పునర్వవస్థీకరణ చేసి, ఆ ప్రాతిపదికపై మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది.

2024 పార్లమెంటు, శాసనసభల ఎన్నికలలోనే ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. కాని జనాభా లెక్కలు, నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ పేరుతో ప్రభుత్వం చట్టం అమలును వాయిదా వేసింది. అమలును వాయిదా వేసిన ప్రభుత్వమే ఇపుడు చట్టం అమలుకు అందరూ మద్దతివ్వాలని లేఖలు రాయటం హాస్యాస్పదంగా ఉన్నది. లేని నెపాన్ని ప్రతిపక్షాలపై మోపి, లబ్ధి పొందాలనే హ్రస్వదృష్టి మినహా, విశాల దృక్పథంతో ఆలోచించే పరిపక్వత మోడీకి లేదు.బెంగాల్ వామపక్ష ప్రభుత్వం మహిళలకు ×మొదట రిజర్వేషన్లు కల్పించింది. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న భావన బిజెపికి ఏ కోశానా లేదు. 1977లో పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం మొదటగా పంచాయతీ, సమితి, జిల్లా పరిషత్‌లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించింది. తర్వాత దానిని 50 శాతానికి పెంచింది. పశ్చిమ బెంగాల్‌ను స్ఫూర్తిగా తీసుకొని నాటి ప్రధాని రాజీవ్ గాంధి దేశ వ్యాపితంగా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చారు. రాజ్యాంగ సవరణల తర్వాత దేశమంతటా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి.

స్థానిక సంస్థలతో పాటు పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ ఊపందుకుంది. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తర్వాత మరికొన్ని సార్లు కూడా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ బిజెపితో పాటు సమాజ్‌వాది, ఆర్‌జెడి లాంటి ప్రతిపక్షాలు కూడా సహకరించక పోవటంతో ఆమోదం పొందలేదు. ప్రతిసారీ ప్రభుత్వం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టటం, తర్వాత సభ వాయిదాలు పడి, సభ కాల పరిమితి ముగిసిపోవటంతో బిల్లు కూడా మురిగిపోయేది. 2002లో పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు పూర్తి మద్దతు ఇస్తామని కాంగ్రెస్, వామపక్షాలు వాజ్‌పేయి ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. కాని ప్రభుత్వం బిల్లును ఆమోదించటానికి చొరవ తీసుకోలేదు. 2003లో బిల్లును రెండుసార్లు తిరిగి ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, బిల్లును ఆమోదిస్తామని చెప్పింది. కాని ఆ తర్వాత బిల్లును వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ మనోహర్ జోషి ప్రకటించారు. కాంగ్రెస్ బిల్లును అడ్డుకుంటున్నదని, 2004 ఎన్నికలలో పూర్తి మెజారిటీ సాధించిన తర్వాత బిల్లును ఆమోదిస్తామని ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వాజ్‌పేయి ప్రకటించారు. కాని 2005లో పార్లమెంటులో తిరిగి బిల్లును ప్రవేశపెట్టగా, కుల ప్రాతిపదికపై బి.సి మహిళలకు కోటాలో ప్రత్యేక కోటా ఇవ్వాలని ఉమా భారతి, ఇతర బిజెపి నాయకులు డిమాండ్ చేసి బిల్లుకు ఆటంకం కల్పించారు. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు కూడా ఆటంకాలు కల్పించినప్పటికీ, బిజెపి పూర్తి మద్దతిచ్చి, నిజాయితీగా వ్యవహరించినట్లైతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పుడో ఆమోదం పొందేది.

యుపిఎ ప్రభుత్వం 2008లో ఈ బిల్లును మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టింది. 2010 మార్చి 9వ తేదీన రాజ్యసభ ఈ బిల్లును మూడింట రెండొంతుల మెజారిటీతో ఆమోదించింది. ఆమోదానికి ముందు బిల్లుపై రెండు రోజులు చర్చ జరిగింది. చర్చ సందర్భంలో నాటకీయ సన్నివేశాలతో పాటు హింసాత్మక ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కొందరు ఎంపీలు పరస్పరం దూషించుకోవటంతో పాటు చేయి చేసుకొనే పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించినప్పటికీ లోక్‌సభ ఆమోదించలేదు. మహిళా రిజర్వేషన్ల కోసం మహిళలు, వామపక్షాలు, ప్రజల నుండి ఒత్తిడి పెరుగుతుండటం, నాడు పార్లమెంటులో గణనీయ శక్తిగా ఉన్న వామపక్షాలు పూర్తి మద్దతివ్వటంతో ఇక వాయిదా వేయటం బిజెపికి సాధ్యం కాలేదు. తప్పనిసరి పరిస్థితులలో 2023లో ఆమోదించినా, అమలుకు ఆటంకాలు కల్పించింది. ఇపుడు రాజకీయ ప్రయోజనాల కోసం తక్షణం అమలు చేయాలని మోడీ యాగీ చేస్తున్నారు. మనువాద దృక్పథం జీర్ణించుకుపోయిన బిజెపి మహిళలు రాజకీయంగా ఉన్నత స్థానాలలోకి రావటాన్ని అంగీకరించదు. మహిళలను అవమానించటం, వారిని వేధించటం బిజెపి, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగానికి, వారి నాయకులకు నిత్యకృత్యంగా ఉన్నది. 2002లో గుజరాత్‌లో మహిళలపై అత్యాచారాలు, హింసాకాండను ఏ విధంగా కొనసాగించారో దేశమంతా చూసింది. మోడీ ముఖ్యమంత్రిగా ఉండగానే ఈ దారుణాలు జరిగాయి. బాధితులకు సహాయం చేస్తున్న తీస్తా సెతల్వాద్ లాంటి స్వచ్ఛంద సేవకులను, రాణా ఆయూబ్ లాంటి జర్నలిస్టులను వెంటాడి వేధిస్తున్నారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ లాంటి క్రీడాకారులను బిజెపి నాయకుడు, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వేధిస్తున్నాడని రోజుల తరబడి రోదించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం, నగంగా ఊరేగించటం వంటి వాటికి పాల్పడిన వారిపై ఆ ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. మతం, ప్రాంతం, గుర్తింపు ఆధారంగా బిజెపి వ్యవహరిస్తున్నది. తమకు కాని మతం, ప్రాంతం వారైతే ఎటువంటి దారుణాలు జరిగినా పట్టించుకోవటం లేదు. గుర్తింపు ఏదైనప్పటికీ మహిళలు మహిళలే. ఒక మహిళ గౌరవాన్ని కాపాడలేని వారు ఇతర మహిళలకు రక్షణ కల్పిస్తారన్నది కల్ల. మహిళల గౌరవాన్ని కాపాడలేని వారు వారిని రాజకీయ అధికారంలో భాగంగా చేసుకుంటారనేది కూడా నమ్మలేం. కాని ప్రస్తుతం మన దేశంలో అమలులో ఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల ఓట్లు సంపాదించాలంటే వారికి రిజర్వేషన్లు, కొంత మేరకు అధికారంలో భాగం కల్పించటం తప్పనిసరి. అందువలన మనువాదం అమలు కోసం సన్నాహాలు చేస్తున్న బిజెపి కూడా మహిళలకు అధికారంలో భాగం కల్పించటం గురించి మాట్లాడుతున్నది. అందువలన మహిళా బిల్లుపై బిజెపి చేస్తున్న ప్రచారం ఎన్నికల లబ్ధి కోసం మినహా నిజంగా మహిళలకు అధికారంలో భాగం పంచటం కోసం చేస్తున్నది కాదు. మహిళలలో పెరుగుతున్న చైతన్యం, వామపక్ష ఉద్యమాల ప్రభావం, బిజెపికి తగ్గుతున్న ప్రజల మద్దతు ఇటువంటి విన్యాసాలు చేయక తప్పని పరిస్థితులను ఆ పార్టీకి కల్పిస్తున్నాయి. బిజెపి ఎటువంటి వాగ్దానాలు చేసినప్పటికీ మహిళల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలను అడ్డుకోవటం, దారి తప్పించటం ఆ పార్టీకి సాధ్యం కాదు.

# డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

# క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి... సూచనలు, సలహాలు స్వీకరణ

- మొదటి పేజి తరువాయి

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లేశ్వరి మాట్లాడుతూ, ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో ఏపీలోనూ క్రీడాకారుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో తనకు మంత్రి లోకేష్ అండగా నిలిచారని ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి గుర్తుచేసుకున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించాలని హాకీ క్రీడాకారిణి రజని కోరారు. 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్న తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం ద అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ అభ్యర్థించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడారంగం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పలువురు క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కిడాంబి శ్రీకాంత్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, లలిత్ బాబు, షేక్ అర్షద్‌తో పాటు పలువురు క్రీడాకారులు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం కోసం భక్తుల నుంచి కోటి రూపాయల విరాళాలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి హైకోర్టులో జరుగుతున్న విచారణపై ఆయన ఈరోజు స్పందించారు. త్వరలోనే అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో అత్యంత వైభవంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఆకివీడులో పురాతన రామాలయం ఉందనే విషయం సాక్షి మీడియా కథనాల ద్వారానే తనకు మొదట తెలిసిందని, అయితే అక్కడకు వెళ్లినప్పుడు తనపై దాడి చేయించారని రఘురామ ఆరోపించారు. అనుమతి లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని న్యాయవాది జడా శ్రవణ్ మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారని, దీనిపై నేడు విచారణ జరిగిందని తెలిపారు. ఆలయం, మసీదు లేదా చర్చి.. ఏదైనా సరే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని, చట్టబద్ధంగానే రామాలయ నిర్మాణం చేపడతామని కోర్టుకు విన్నవించినట్లు చెప్పారు.ఆలయ నిర్మాణానికి నిబంధనలు గుర్తు చేస్తున్నారని, కానీ కొందరు నిర్వహిస్తున్న చర్చిలకు మాత్రం ఎటువంటి అనుమతులు లేవని రఘురామ ఆరోపించారు. తాడేపల్లిగూడెంలో మీటింగ్ హాల్ పేరుతో అనుమతి తీసుకుని చర్చిగా మార్చారని, దీనిపై అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన లేదని మండిపడ్డారు.నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌తో సహా పలు ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దొంగలా ఎత్తుకెళ్లడం దేనికి?
## పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- మొదటి పేజి తరువాయి

ఎదిగిన వ్యక్తిని ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ కంప్యూటర్లు, ఫోన్లు సీజ్ చేయడం దారుణమన్నారు.

జగన్ చుట్టూ ఉన్నవారిని భయపెట్టాలనే కుట్రతోనే 20 నెలలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో, జగన్ వెంట జెండా మోసేవారిని ఆపలేరని స్పష్టం చేశారు. "శ్రీహరిని 15 రోజులు జైల్లో పెట్టగలరు, అంతకంటే ఏం చేయగలరు? జైలు నుంచి వచ్చాక ఆయన మళ్ళీ జగన్ కోసమే పనిచేస్తారు" అని అన్నారు. లోకేశ్ మాటలు విని పోలీసు వ్యవస్థను పతనావస్థకు తీసుకెళుతున్నారని, దీని పర్యవసానాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ కక్షల కోసం పోలీసులను వాడుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని గుర్తు చేశారు.ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇప్పటికే చంద్రబాబుకు మంగళహారతి పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ లకు హితవు పలికారు. పోలీసులు కూడా అతిగా వ్యవహరించి భవిష్యత్తులో ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

## మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.

# పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధీ వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.

పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం

అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.

'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం.

జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.

రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.

ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.

నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.

ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం

ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని గుర్తుచేశారు.

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్...
## భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- మొదటి పేజి తరువాయి

పునరుద్ధరిం చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం.ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు.గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- మొదటి పేజి తరువాయి

చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు.ప్రపంచ ఇంధన సరఫరాలో హార్మూజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు.కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

- మొదటి పేజి తరువాయి

మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా | ఎన్.టి.ఆర్. జిల్లా | గుంటూరు జిల్లా | పల్నాడు జిల్లా | బాపట్ల జిల్లా

# జగన్ మత్స్యకారుల కడుపుకొడితే..

## చంద్రబాబు వారి బతుకుదెరువు అయ్యారు : ప్రత్తిపాటి

**పోర్టులు, తీరప్రాంతాలను తన తాబేదార్లకు దోచిపెట్టినప్పుడు జగన్ కు మత్స్యకారుల జీవనోపాధి కనిపించలేదా? : ప్రత్తిపాటి**

**జీవో 217 తో మత్స్యకారుల కడుపుకొట్టినప్పుడు జగన్ కు వారి బతుకుదెరువు గుర్తురాలేదా? : ప్రత్తిపాటి**

**మత్స్యకార బీమా, డీజిల్ రాయితీ. వేట నిషేధ భృతి, వేట సామర్థ్యం పెంపునకు మంగళం పాడిన ఘనుడు జగన్ : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 15 : చిలకలూరిపేట : అవినీతి.. దౌర్జన్యం..దోపిడీలకు పాల్పడి జైలుపాలైన వైసీపీనేతల్ని పరామర్శించే జగన్..అలవాటులో పొరపాటుగా మత్స్యకారుల వద్దకు వెళ్లినట్టున్నాడు. ఆయన ప్యాలెస్ లలో ఉండటమే రాష్ట్రానికి శ్రేయస్కరం.. ప్రజలకు సంతోషకరం. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కష్టార్జితాన్ని, ఫిష్ మార్ట్ ల పేరుతో వైసీపీ కార్యకర్తలకు దోచిపెట్టిన జగన్.. నేడు మత్స్యకారుల సంక్షేమంపై మొసలి కన్నీరు కారుస్తున్నాడు. రాష్ట్రంలోని పోర్టులను తన తాబేదార్లకు, తీరప్రాంతాన్ని తన పార్టీ నాయకులకు ధారాధత్తం చేసినప్పుడు జగన్ కు మత్స్యకారుల ఉపాధి గుర్తురాలేదా? మత్స్యకారుల కడుపుకొట్టేలా, వారికి జీవనోపాధి లేకుండా జీవో ఎం.ఎస్- 217 తన ప్రభుత్వంలో విడుదల చేసినప్పుడు జగన్ కు వారి బతుకు దెరువు కనిపించలేదా? అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారులపై పగబట్టిన జగన్.. నేడు వారికి అండగా నిలుస్తున్నట్టు రాజకీయ రంగులు మారుస్తున్నాడు. గతంలో జగనన్నతోడు.. మత్స్యకార భరోసా పేరిట జాలర్లను నమ్మకమనే వలలో బంధించి, మోసం, వంచన అనే చేపల్ని వారికి బహుమతిగా అందించిన ఘరానా మోసగాడు జగన్. ఎన్ని కట్టుకథలు చెప్పినా.. ఎన్ని వేషాలు వేసినా.. జగన్ మనసునిండా మత్స్యకారులపై నిలువెల్లా విద్వేషమే ఉంటుందనేది ఎప్పటికీ కాదనలేని పచ్చి నిజం.

ఆది నుంచి మత్స్యకారులకు అండగా నిలిచింది చంద్రబాబే

మత్స్యకారులకు ఆదినుంచి అండగా నిలిచి, వారికి అన్నివేళల్లో రక్షకుడిగా నిలిచింది చంద్రబాబే. బీమా, ఉపాధి కల్పన, డీజిల్ రాయితీ, ఫిషింగ్ జెట్టీల నిర్మాణం, వేట సామర్థ్యం పెంపు, జీపీఎస్ పరికరాలు అందచేతతో మత్స్యకారుల జీవనోపాధి మార్గాలు పెంచింది టీడీపీ ప్రభుత్వమే. కాకినాడ, మచిలీపట్నం హార్బర్ల అభివృద్ధితో వారి జీవనోపాధికి భరోసా కల్పించింది చంద్రబాబు. ఫిషరీస్ ఎగుమతుల ప్రోత్సాహానికి కోల్డ్ చెయిన్ వ్యవస్థ, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుది. వేట నిషేధ సమయంలో నిత్యావసరాలు, బియ్యం అందించి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు చంద్రబాబు. ప్రకృతి విపత్తులు, తుపాన్లను ముందే పసిగట్టి, జాగ్రత్తపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో వారి జీవితాలకు భద్రత కల్పించడం ద్వారా అసలైన బతుకుదెరువు అందించిన చంద్రబాబు.., మత్స్యకారులకు నిజమైన రక్షకుడు అయ్యాడు .” అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

డి.యం.పల్లి యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

# జనగణనతోనే ప్రజా సంక్షేమం

## ఘనంగా ముగిసిన రెండో విడత శిక్షణా కార్యక్రమం.






చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 15 : చిలకలూరిపేట: దేశ భవిష్యత్తుకు, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని పల్నాడు జిల్లా ఫీల్డ్ ట్రైనర్లు పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోనే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సెన్సెస్ 2027లో భాగంగా నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సెస్ ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించే రెండో విడత శిక్షణా కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ఫీల్డ్ ట్రైనర్లు కె.తిరుపతి స్వామి మరియు జే. పార్థసారథి హాజరై, శిక్షణార్థులకు కీలక సూచనలు చేశారు. ప్రతి ఇంటిని సందర్శించి,హౌస్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా ఎలా నిర్వహించాలో వివరించారు.ఈసారి జనగణనలో మొబైల్ యాప్‌ల వినియోగం, డిజిటల్ డేటా సేకరణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.సరైన గణాంకాలు ఉంటేనే ప్రభుత్వం మెరుగైన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయగలదని వారు స్పష్టం చేశారు.ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారానే అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలను అందించే అవకాశం ఉంటుంది.మొత్తం నాలుగు బ్యాచ్‌లుగా నిర్ణయించిన ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా, ప్రస్తుతం రెండో బ్యాచ్ శిక్షణ విజయవంతంగా పూర్తయింది.మిగిలిన రెండు బ్యాచ్‌లకు త్వరలోనే శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సవాళ్లు,వాటి పరిష్కార మార్గాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో టిపిఎస్, టిపిఓ అధికారులు, సచివాలయ సిబ్బంది, సూపర్వైజర్లు మరియు సెన్సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేశ్ సారథ్యంలోని తెలుగుదేశం 3.0 వెర్షన్.. భవిష్యత్ లో రాజకీయ పార్టీల నిర్మాణ తీరును మార్చే గొప్ప క్రియేషన్ కానుంది : ప్రత్తిపాటి

**చంద్రబాబు అనుభవం దారి చూపితే.. లోకేశ్ ఆలోచనలు పార్టీలో, ప్రభుత్వంలో పారదర్శకత..వేగం పెంచుతాయి : ప్రత్తిపాటి**

**టీడీపీ నూతన కమిటీల కూర్పులో సామాజిక న్యాయం, మహిళా ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత : ప్రత్తిపాటి**

**పార్టీకి యువరక్తం ఎక్కించిన లోకేశ్.... ఆదినుంచి అండగా ఉన్న అనుభవాన్ని టీడీపీకి బలమైన ఆదరువుగా నిలిపాడు : ప్రత్తిపాటి**

**చంద్రబాబు విజన్ 2047 లక్ష్యసాధనతో పాటు.. 2029 ఎన్నికల్లో టీడీపీ భారీ విజయానికి నూతన కమిటీలు తిరుగులేని చోదకశక్తులుగా పనిచేస్తాయి : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 15 : చిలకలూరిపేట : లోకేశ్ సారథ్యంలో అవతరించిన తెలుగుదేశం 3.0 వెర్షన్ భవిష్యత్ లో రాజకీయపార్టీల నిర్మాణ తీరును మార్చే సరికొత్త క్రియేషన్ కానుంది. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి దారి చూపితే.. లోకేశ్ ఆలోచనలు పాలనలో, పార్టీలో పారదర్శకత, వేగం పెంచుతాయి. టీడీపీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేశ్ నాయకత్వంలో పార్టీ క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతమవుతుంది. అదే సమయంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కేడర్ ను సమన్వయం చేయడం ద్వారా మున్ముందు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్మాణంలో లోకేశ్ ప్రధాన భూమిక పోషించనున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయతీలకు మారుపేరైన కార్యకర్తలనే లాంచ్ పాడ్ ల అమరికతతో టీడీపీని లోకేశ్ మరింత శక్తివంతమైన పొలిటికల్ మిసైల్ గా మార్చనున్నారు. తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ఎంపికలో యువనాయకుడు, మంత్రి నారా లోకేశ్ సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, మహిళా ప్రాతినిధ్యానికి సముచిత ప్రాధాన్యత కల్పించారు. కార్యకర్తే అధినేత.. కష్టేఫలి అన్న మాటల్ని ఆచరణలో పెట్టడం ద్వారా.. కార్యకర్తల కష్టం.. కన్నీరు.. కఠోరశ్రమ, ప్రాణత్యాగాలకు నిజమైన గుర్తింపు కల్పించారు. కొత్త కమిటీల ఎంపిక ద్వారా... 2029 ఎన్నికల్లో తిరుగులేని విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణుల సేవల్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువనేత నిర్ణయించారు. నూతన కమిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం పెంచిన లోకేశ్.. ఆయా వర్గాల సంక్షేమం. అభ్యున్నతికి టీడీపీ ఎల్లప్పుడూ కట్టుబడే ఉంటుందని స్పష్టమైన సంకేతాలిచ్చారు. యువరక్తంతో పసుపుపార్టీకి నూతన జవసత్వాలు అందించిన లోకేశ్.. ఆదినుంచి పార్టీకి అండగా ఉన్న అనుభవాన్ని, ఆలోచనల్ని పార్టీ పటిష్టత, నిర్మాణానికి బలమైన ఆదరువుగా నిలిపారు. పార్టీ కొత్త నాయకత్వం.. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీని రాష్ట్రంలోనే తిరుగులేని రాజకీయ శక్తిగా నిలపడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి. స్థానిక ఎన్నికల్లో సాధించిన అనూహ్య విజయంతో.. పునర్విభజనతో పెరిగే శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో జరిగే 2029 ఎన్నికల్లో టీడీపీ విజయభేరి, జాతీయస్థాయిలో మారమోగాలన్నదే లోకేశ్ బలమైన ఆకాంక్ష. అదేవిధంగా అధినాయకుడు, రాష్ట్ర నాయకుడు అయిన చంద్రబాబు విజన్ 2047 లక్ష్యసాధనలోనూ టీడీపీ నాయకత్వం బలమైన చోదకశక్తిగా ఎదగాలి. టీడీపీ శ్రేణులు.. పార్టీ నిర్మాణం, బలోపేతంలో చూపే పట్టుదల.. నిబద్ధత.. నిజాయితీలను మిత్రపక్ష పార్టీల మైత్రిబంధం బలోపేతంలోనూ చూపాలన్నదే లోకేశ్ అభిలాష. ఇప్పటివరకు టీడీపీ సిద్ధాంతాలు.. అభివృద్ధి, సంక్షేమ నమూనాను కాపీకొట్టిన పార్టీలు నాయకులు... ఇకపై తమ పార్టీల నిర్మాణంలో లోకేశ్ ఐడియాలజీని అనుకరిస్తారు. అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## డి.యం.పల్లి యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 15: ప్రపంచ మేధావి విజ్ఞాన గని సామాజిక సమానత్వ న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దగ్గుమల్లి వారి పాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం డి.యం.పల్లి యూత్ గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు గుండె సంబంధిత వ్యాధులు, జనరల్ మెడిసిన్, నరాములకు సంబంధించిన వ్యాధులు ఆర్థోపెటిక్, ఊపిరితిత్తులు, కిడ్నీ, కంటి, దంతములకు, సంబంధిత వ్యాధులకు సంబంధించి ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలను సలహాలతో పాటు ఉచితంగా సుమారు 250 మందికి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరదల మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితంలో ఎదురైన కష్టాలు అంబేద్కర్ ను వెనక్కు నెట్టలేదని పేర్కొన్నారు. చదువుపై తనకున్న శ్రద్ధతో, ఆసక్తితో, పట్టుదలతో విద్యావంతుడిగా ఎదిగారని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం ఉంది అంటే అది అంబేద్కర్ కృషి ఫలితమేనని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు అని చెప్పిన ఆయన మాటలను గుర్తుంచుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కోరారు. ముఖ్యంగా ఆయన చెప్పిన పే బ్యాక్ టు ది సొసైటీ నినాదాన్ని ప్రతి మారువమూల గ్రామంలోని ప్రతి యువతలో స్ఫూర్తి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ సమాజానికి మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కిమ్స్ శికర హాస్పిటల్, వాసన్ ఐ కేర్, వారాహి డెంటల్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్ మరియు డి.ఎం.పల్లి యూత్ పాల్గొన్నారు.

# దళితుల పట్ల రఘురామకృష్ణ రాజు తన వైఖరి మార్చుకోవాలి.

## క్రిస్టియన్ సేవా సంఘ్ నేషనల్ ప్రెసిడెంట్ మల్లెల రాజు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 15: ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు అయితే ఆంధ్ర రాష్ట్రంలో ఉండి భీమవరం ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అంబేద్కర్ జెండాను పీకి ఫ్లెక్సీలు చిపటం భారత రాజ్యాంగ అవమానించినట్లుగా భావిస్తున్నాం అని క్రిస్టియన్ సేవా సంఘ్ నేషనల్ ప్రెసిడెంట్ మల్లెల రాజు ఖండించారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అసెంబ్లీకి వెళ్లిన నీవు రాజ్యాంగ ని రచించిన వ్యక్తి జెండాలు ఫ్లెక్సీలు

పెద్ద అవమానయకర సంఘటనని, ఒక ప్రజాప్రతినిధిగా రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన నీ తీరు ఏ ఎమ్మెల్యే చేయలేని మతాల మధ్య కులాల మధ్య గొడవలు పెట్టడం మీ నైజం నీవల్ల కూటమి ప్రభుత్వం కి తీవ్ర నష్టం కలుగుతుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది గమనించి అతనిని అధికారం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్న అంబేద్కర్ వారసులని చెప్పుకుంటున్న వారు ఏ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ జై భీమ్ టీంలో కానీ అంబేద్కర్ యువజన సంఘాలు కానీ ఖండించకపోవడం అంబేద్కర్ ఆత్మ శోభిస్తుంది అని రఘురామకృష్ణ రాజు తన వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తప్పకుండా ఘోరమైన ఓటమి చవిచూడాల్సి వస్తుంది అన్నారు. రఘురామ కృష్ణరాజు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దళితులను అవమానిస్తే వారిపై దాడులు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# నూతన డి.ఎస్.పి అళహరి శ్రీనివాస్ ను కలిసిన జనసేన నేతలు..



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, అసాంఘిక శక్తులను క్షేత్రస్థాయిలో అరికట్టాలని వినతి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా నూతనంగా నియమితులైన అళహరి శ్రీనివాస్ ను జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అయన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా స్పెషల్ డియస్పిగా నియమితులైన అళహరి శ్రీనివాస్ ను జనసేన నేతలు దుస్సాలువాతో సత్కరించారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిఘా విభాగం కీలకపాత్ర వహించాలని కోరారు. గంజాయి , హెరాయిన్ వంటి మాదకద్రవ్యాల నియంత్రణపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ సెల్ ఫోన్ వంటి పరికరాలతో రెచ్చిపోతున్న అసాంఘిక శక్తులపై ఎప్పటికప్పుడు ఉక్కుపాదం మోపాలని కోరారు. జిల్లా యస్పి వకుల్ జిందాల్ నేత్రత్వంలో జిల్లా పోలీస్ యంత్రాంగం బాగా పని చేస్తుందని ఆళ్ళ హరి కొనియాడారు. అళహరి శ్రీనివాస్ ను సన్మానించ్చిన వారిలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా , కోలా అంజి , కటికలా శివ తదితరులున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా!

కడప . పెన్ పవర్, ఏప్రిల్, 14: ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా కనిపించింది. 2025-26 అకడమిక్ ఇయర్‌లో కడప జిల్లా జూనియర్ ఇంటర్‌లో 66 శాతం, సీనియర్ ఇంటర్‌లో 71 శాతం ఉత్తీర్ణత సాధించింది. సీనియర్ ఇంటర్‌లో బాలురు 63 శాతం, బాలికలు 78 శాతం ఉత్తీర్ణత వెరసి 71 శాతంతో మెరిశారు. అన్నమయ్య జిల్లా జూనియర్ ఇంటర్‌లో 62 శాతం, సీనియర్ ఇంటర్‌లో 67 శాతం ఫలితాలకు పరిమితమైంది. కడప, అన్నమయ్య జిల్లాల ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలో గణనీయమైన తరుగుదల కనిపించింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కడప జిల్లా 25, అన్నమయ్య జిల్లా 26 స్థానాలకు పడిపోయాయి. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఉభయ జిల్లాలు మూడు ర్యాంకులను కోల్పోయి అట్టడుగు ర్యాంకులకు పరిమితం కావడం ఆందోళన కలిగించింది.

# నిర్ణయాధికారంలో నారీ శక్తి భారత ప్రజాస్వామ్యానికి కొత్త దిశ..శోభా కరంద్లాజే..



విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 15, నేను మొదటిసారి కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు, ఆ హాల్‌లోని వారిని చూసి లెక్కించాను. అక్కడున్న మహిళలను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఆ దృశ్యం నాపై బలమైన ముద్ర వేసింది. అది నా వ్యక్తిగత విజయంగా కాకుండా, ప్రజా రంగంలో మహిళలు ఇంకా ఎంత సుదీర్ఘ దూరం ప్రయాణించాలో గుర్తుచేసే ఒక స్పష్టమైన హెచ్చరికలా అనిపించింది.

నాది కోస్తా కర్ణాటకలోని పుత్తూరు సమీపంలో ఉన్న ఒక చిన్న గ్రామం. గొప్ప సంప్రదాయ విలువలు కలిగిన ఈ ప్రాంతంలో మహిళలు ఎప్పుడూ వారి ధైర్యాన్ని, పట్టుదలను చాటుతూనే ఉంటారు. అలాంటి వారి శక్తిని ప్రజా జీవితంలోకి మళ్లించడం అంటే ఏమిటో, కేవలం పలువురు మాత్రమే నడిచిన దారిలో ప్రయాణించడం ఎంత కష్టమో, అలాగే ప్రతి మహిళలకు అదే స్ఫూర్తితో, ఒకే విధమైన అవకాశం ఎలా లభించదో, నాకు తెలుసు.

నారీ శక్తి వందన్ అధినియం ఇప్పటికే ఆమోదం పొందింది. సెప్టెంబర్ 2023లో పార్లమెంటు దీనిపై తన నిర్ణయాన్ని ప్రకటించింది; రాజ్యాంగ సవరణ కూడా పూర్తయింది. అయితే..ఇచ్చిన మాటను నిలబెట్టుకునే అసలు సవాలు ఇప్పుడే మొదలవుతుంది.

ప్రజల ప్రాతినిధ్యమే నిజమైన ప్రజాస్వామ్యం

భారతదేశంలో 67 కోట్ల మంది మహిళలు ఉన్నారు. కానీ దశాబ్దాలుగా మన చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కేవలం 15 శాతానికే పరిమితమైంది. సగం జనాభాను నిర్ణయాధికార ప్రక్రియకు దూరంగా ఉంచే ఏ దేశాన్నైనా పూర్తి స్థాయి ప్రజాస్వామ్యమని పిలవలేము; అది ఇంకా అభివృద్ధి చెందుతున్న వ్యవస్థగానే మిగిలిపోతుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి నారీ శక్తి వందన్ అధినియం ఒక కీలకమైన అడుగు. అయితే, కాగితం మీద ఉన్న చట్టానికి విలువుండాలంటే అది సమర్థవంతంగా అమలు కావాలి. ముందుగా జనగణన జరగాలి, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన పూర్తయి, పార్లమెంటులో, ప్రతి రాష్ట్ర అసెంబ్లీలో మూడో వంతు స్థానాలు మహిళలకు దక్కాలి.

చట్టాలు చేసే చోట మహిళలు ఉన్నప్పుడు, ఆ చట్టాల ప్రాధాన్యతలు మారుతాయి. దశాబ్దాల క్రితమే పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం వల్ల వచ్చిన మార్పులను మనం గమనించవచ్చు. అక్కడ నీరు, ఆరోగ్యం, విద్య, శిశు పోషణ వంటి అంశాలకు ఎక్కువ నిధులు కేటాయించారు. అవినీతి తగ్గడమే కాకుండా, సమాజం పట్ల జవాబుదారీతనం పెరిగింది. ఇదంతా ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు; అధికారంలో సరైన ప్రాతినిధ్యం ఉంటే వచ్చే ఫలితమే ఇది.

చక్రబంధాన్ని ఛేదించడం: మహిళల తమ సొంత ప్రతిభతో" పైకి రావాలనే వాదనను నేను విన్నాను. ఆ భావనను నేను గౌరవిస్తాను, కానీ ఆ ప్రాతిపదికను నేను అంగీకరించను. ప్రతిభ అనేది శూన్యం నుంచి రాదు. ఎక్కడైతే అవకాశం ఉంటుందో, అక్కడ మాత్రమే ప్రతిభ వికసిస్తుంది.

తరతరాలుగా సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అడ్డంకులు ప్రతిభావంతులైన మహిళలను రాజకీయాలకు దూరంగా ఉంచాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఎప్పుడూ బలమైన పరిచయాలు, రాజకీయ వారసత్వం మరియు ఇంటి బాధ్యతల నుండి విముక్తి ఉన్నవారికే అనుకూలంగా ఉంటూ వచ్చింది. మరోవైపు, మహిళలకు ఇవేవీ అందుబాటులో లేవు.

రిజర్వేషన్ అనేది ప్రతిభను తగ్గించదు. ప్రతిభకు ఉన్న అడ్డును తొలగిస్తుంది.

మొదట్లో మహిళలు పెద్ద సంఖ్యలో పంచాయతీల్లోకి ప్రవేశించినప్పుడు వారిని చాలామంది తక్కువ చేసి చూశారు. కానీ కాలక్రమేణా, అనేక అధ్యయనాల్లో వారు తమ పురుష సహచరుల కంటే సమర్థవంతంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిజాయితీగా పని చేస్తున్నారని స్వయంగా వారి గ్రామాలే ధృవీకరించాయి. మహిళలకు సరైన అవకాశం ఇస్తే, వారు కేవలం పాల్గొనడమే కాదు... ముందుండి నడిపిస్తారు.

విధాన రూపకల్పనలో దీని ప్రాముఖ్యత: ప్రభుత్వంలో నాకున్న సుదీర్ఘ అనుభవాన్ని బట్టి ఒకటి మాత్రం చెప్పగలను. నిర్ణయాలు తీసుకునే చోట ఎవరైతే ఉన్నారో వారిని బట్టే అక్కడి నిర్ణయాలు జరుగుతాయి. అందుకే.. మహిళా శాసనకర్తలు ఉన్నప్పుడు, మాతృత్వ ఆరోగ్య నిధుల వంటి వాటిలో కోత విధించకుండా గట్టిగా పోరాడుతారు. అమలులో ఉన్న విధానాలు మహిళలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వారు గుర్తించగలరు. పురుష సహచరులు గమనించలేని నియోజకవర్గ సమస్యలను మహిళలు అర్థం చేసుకోగలరు.

పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలలో 33% రిజర్వేషన్ అంటే, మొదటిసారిగా మహిళల గొంతుకలు ఏదో అరుదుగా వినిపించేవి కావు, అవి వ్యవస్థలో భాగమైపోతాయి. శాశ్వతమవుతాయి. ఇక వాటిని విస్మరించడం ఎవరికీ సాధ్యం కాదు.

నారీ శక్తి: దార్శనికత నుంచి చట్టం వరకు: మహిళల పూర్తి, సమాన భాగస్వామ్యం లేకుండా భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని చాటుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎప్పటి నుంచో నమ్ముతున్నారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాలేదు; 'బేటీ బచావో బేటీ పఢావో' నుంచి జన్ ధన్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన వరకు మహిళలకు పెద్దపీట వేయడం వెనుక ఉన్న బలమైన నమ్మకం ఇది. ఆయన నారీ శక్తి'ని ఒక నినాదంగా కాకుండా, వికసిత భారత్'కు పునాదిగా భావిస్తారు. మహిళా సాధికారతను కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా, ప్రభుత్వ పాలనా నిర్మాణంలోనే భాగం చేయడం ద్వారా ఆ దార్శనికతకు 'నారీ శక్తి వందన్ అధినియం' ఒక సంపూర్ణ రూపం ఇచ్చింది.

పార్టీలకు అతీతంగా నా సహచరులకు ఒక విన్నపం: ఇది మనందరికీ సంబంధించిన సందర్భం. ఏ ఒక్క పార్టీకో కాకుండా, ఒక వ్యవస్థగా పార్లమెంటుకు దక్కిన గౌరవం. ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో దేశానికి సేవలందించిన ఒక మహిళగా నేను మీ అందరినీ కోరుతున్నాను. భారత ప్రజాస్వామ్యం మరింత పటిష్టంగా, పరిపూర్ణంగా మారాలని మనందరం కోరుకుంటున్నామని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు మనం భారతీయ మహిళల పట్ల చూపించాల్సిన బాధ్యత... ఆలస్యం చేయకుండా జనగణనను నిర్వహించడం, నియోజకవర్గాల పునర్విభజనను పూర్తి చేయడం, ఒక్క రోజు కూడా వృథా కాకుండా చూడటం.

ఈ చట్టం అమలు, రిజర్వ్ సీట్ల మార్పిడి, ప్రాక్సీ అభ్యర్థులు వంటి విషయాలపై ఉన్న ఆందోళనలను నేను అర్థం చేసుకోగలను. ఇవి చర్చించాల్సిన అంశాలే, కానీ వీటికి తక్షణ పరిష్కారం చూపాలనేది నా ఆకాంక్ష. ఈ చట్టం వెనుక ఉన్న సిద్ధాంతం సరైనది, దీని అవసరం ఎంతో ఉంది. పరిపూర్ణత కోసం వేచి చూస్తూ, ఒక గొప్ప మార్పుకు అడ్డుపడకూడదని నా విన్నపం.

న్యాయబద్ధంగా ఉండాలని కోరుకునే దేశం: సెప్టెంబర్ 2023లో ఒక చరిత్ర సృష్టించబడింది. కానీ ఆ తర్వాత మనం చేసే పనులను బట్టే ఆ చరిత్రకు ఒక అర్థం ఉంటుంది. న్యాయబద్ధంగా ఉండాలనుకునే ఏ దేశమైనా, తాను చేసిన చట్టాలను నిబద్ధతతో అమలు చేస్తుంది. దేశానికి సేవ చేయాలనుకునే ప్రతీ యువతి కోసం, ఇప్పటి వరకు సరైన వేదిక దొరకని నాయకురాలి కోసం, తమ గొంతు వినిపించే అవకాశం రాని ప్రతీ మహిళ కోసం... మనం చర్యలు తీసుకోవాల్సిన సమయమిదే.

ఈ చట్టాన్ని అమలు చేయండి. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచండి. యావత్ భారతదేశం దీనికోసం ఎదురుచూస్తోంది..

# చల్లపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

చల్లపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15 ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన చల్లపల్లి మండల ప్రజలు నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో చల్లపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని చల్లపల్లి వాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల నుంచి చల్లపల్లికి భౌగోళికంగా, చారిత్రాత్మకంగా గుర్తింపు ఉందని అన్నారు. దివిసీమకు ముఖ ద్వారంగా ఉన్న చల్లపల్లి ప్రముఖ వ్యాపార కేంద్రంగా, విద్య, వైద్య సేవలు పరంగా ముందంజలో ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాలతో చల్లపల్లికి జాతీయస్థాయిలో గుర్తింపు కూడా ఉందన్నారు. జనాభాపరంగా చూసినా.. మౌలిక సదుపాయాల పరంగా చూసినా.. భౌగోళిక పరంగా చూసిన కొత్తగా ఏర్పడబోయే నియోజకవర్గ మండలాలకు చల్లపల్లి కేంద్ర బిందువు అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. కొత్తగా ఏర్పడబోయే నియోజకవర్గానికి చల్లపల్లి కేంద్ర బిందువుగా ఉంటే అది అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కావున రాజకీయ ఒత్తిడిలకు, ప్రాంతీయ తత్వాలకు తావు లేకుండా అభివృద్ధినే ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని చల్లపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం సర్వే డిటీ నీలిమకు వినతి పత్రాన్ని అందజేశారు. వెనిగళ్ళ తారక జగదీష్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మోపిదేవి ద్వారకానాథ్, మోతుకూరి ఏడుకొండలు, అల్లంశెట్టి వెంకటాచలం (చలం), అబ్దుల్ నజీర్, పరుచూరి బాబు, కోట అంజి, తెనాలి శ్రీను, గుర్రం రాజు, గుర్రం ప్రసాద్, మిరియాల శ్రీనివాసరావు, ఆకుల పాండు, దుట్ట రమణ, ఎర్ర గంగాధరరావు, రెడ్డమ్మ, వక్కలగడ్డ విశ్వేశ్వరరావు, ఎడ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద జనాభాగణన 2027 ప్రారంభమైంది..

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 15, ఏప్రిల్ 2026 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేపటి నుండి జనాభాగణన 2027 యొక్క మొదటి దశ --- ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన (హెలో ) --- ప్రారంభించనుంది. ఇది దేశంలోనే అతిపెద్ద పరిపాలనా మరియు గణాంక కార్యక్రమానికి శ్రీకారం అవుతుంది. ఇది భారతదేశంలో డిజిటల్ డేటా సేకరణ మరియు స్వీయ-గణన (సెల్ఫ్ఏనుమేరేషన్ )తో నిర్వహించబడుతున్నమొదటి జనాభాగణన. మొదటి దశలో, స్వీయ-గణన పోర్టల్ 2026 ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుంది. అనంతరం, ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన 2026 మే 1 నుండి మే 30 వరకు నిర్వహించబడుతుంది. స్వీయ-గణన ప్రక్రియ ఒక భద్రత గల వెబ్ ఆధారిత సదుపాయం, ఇది తెలుగు సహా 16 ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంటుంది. తొలిసారిగా, ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో(ఉదయం 6.00 నుండి రాత్రి 12.00 వరకు) ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. తర్వాత ఎన్యుమరేటర్ వచ్చినప్పుడు ఈ వివరాలను ధృవీకరిస్తారు. గత జనాభాగణనల మాదిరిగానే, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రతి ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తారు, అయితే స్వీయ-గణన ఒక అదనపు సదుపాయం. స్వీయ-గణన లో పాల్గొనడానికి, ప్రజలు సి . సెంసుస్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్‌లో తమ రాష్ట్రం, కుటుంబ యజమాని పేరు, మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. తరువాత జిల్లా, గ్రామం/పట్టణం మరియు నివాస ప్రాంతాన్ని నమోదు చేసి మ్యాప్‌లో గుర్తించాలి. వివరాలను విజయవంతంగా సమర్పించిన అనంతరం ప్రత్యేకమైన 'సెల్ఫ్-ఎన్యూమరేష న్ ఐడీ' (సి ఐడి ) జనరేట్ అవుతుంది. ఈ సేయిడ్ వారి మొబైల్ లేదా ఈమెయిల్‌కు పంపబడుతుంది. ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ సేయిడ్ ను చూపించి డేటాను ఒకసారి నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన దశలో, గృహాల పరిస్థితి, సౌకర్యాలు, మరియు వాడుతున్నఉపకరణాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుంది. ఈ దశలో




మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయి. ఇవి 2026 జనవరిలో భారత ప్రభుత్వం విడుదల చేయగా, 2026 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ప్రచురించింది. ఈ సమాచారం ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు, విధానాలు మరియు లక్ష్యిత సంక్షేమ కార్యక్రమాలు రూపొందించబడతాయి. జనాభాగణన గణాంకాలు ప్రభుత్వం నిర్వహణకు ఒక ముఖ్యమైన సాధనం. ఇది వచ్చే దశాబ్దానికి భారతదేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వేస్తుంది. 1948 జనాభాగణన చట్టం ప్రకారం సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. జనాభాగణన 2027లో ఉపయోగిస్తున్న డిజిటల్ పరికరాలు అధునాతన ఎన్‌క్రిప్షన్ మరియు మల్టీ-ఫ్యాక్టర్ ధృవీకరణతో అత్యున్నత డేటా భద్రతను నిర్ధారిస్తాయి. ప్రజలు స్వీయ-గణన ద్వారా స్వయంగా నమోదు చేసుకొని లేదా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు సహకరించడం ద్వారా జనాభాగణన లో చురుకుగా పాల్గొనాలని కోరడమైనది....

# ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో గుంటూరు ఆర్కా కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, సీనియర్ ఇంటర్ బైపీసీ లో బానావత్ రూపేశ్వరీ బాయి990 , ఎంపీసీ లో లింగాల సాహితి 987 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో పఠాన్ షానజ్ బేగం, పి. లక్ష్మీనారాయణ 464 మార్కులు సాధించారు. బైపీసీ లో నల్లాని నిఖిత 451 మార్కులు, వి. తేజస్విని 450 మార్కులు సాదించారు. ఈ వివరాలను ఆర్కా కళాశాల ఛైర్మన్ బి. రాములు, డైరెక్టర్లు వాసుబాబు, అనిల్, అకడమిక్ డీన్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. కొత్త సిలబస్ అయినప్పటికీ సమిష్టి కృషితో ఈ మార్కులు సాధించడం జరిగిందని చెప్పారు. నిరంతరం ఇలాంటి ఫలితాలు సాధించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తామని తెలిపారు...

# జన గణన డేటాకు వినూత్న కార్యాచరణప్రతిఒక్కరూ చైతన్యంతో భాగస్వాములు కావాలి.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 15, దేశ ప్రగతి పథానికి దిక్సూచి అయిన జన గణన – 2027లో తొలిదశలో భాగంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) జరుగుతుందని.. ఇందులో ప్రజలు కీలకభాగస్వాములై ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ కోరారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జనగణనపై జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణనలో తొలిసారిగా ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని.. కచ్చితమైన డేటాతో పాటు కీలకమైన జనగణనలో విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. హెచ్ టి టి పి ఎస్ సి . సెన్సుస్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలను పొందుపరుచుకోవచ్చని.. దీనివల్ల సమయం ఆదాతో పాటు దోష రహితంగా కచ్చితమైన డేటా లభిస్తుందని వివరించారు. ఈ విధానం వల్ల ఎన్యూమరేటర్ భౌతిక పరిశీలనకు వచ్చినప్పుడు స్వీయ గణన ద్వారా అందించిన డేటాను త్వరితగతిన ధ్రువీకరించేందుకు వీలవుతుందన్నారు. బిల్డింగ్ నంబరు, కుటుంబంలో మొత్తం సభ్యులు, ఇంటి యాజమాన్య స్థితి, తాగునీటికి ప్రధాన వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ సౌకర్యం ఇలా 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు స్వీయ గణన ద్వారా స్వచ్ఛందంగా అందించవచ్చన్నారు. అదేవిధంగా 15 రోజుల అవుట్‌రీచ్ క్యాంపయిన్‌లో భాగంగా ఒక్కో రోజు ఒక్కో వర్గం లక్ష్యంగా స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు.




ఏప్రిల్ 16న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ, ఎంపీపీ ఛైర్‌పర్సన్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను స్వీయ గణనలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 17వ తేదీన సచివాలయ సిబ్బంది, హెచ్‌వోడీ కార్యాలయాల సిబ్బంది, జిల్లా కార్యాలయాల సిబ్బంది, మండల కార్యాలయాల సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇలా ఏప్రిల్ 30 వరకు వివిధ వర్గాల ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ 15 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. స్వీయ గణనలో ప్రజలందరూ పాల్గొని జిల్లాను ముందువరుసలో నిలపాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.వెంకట రామయ్య పాల్గొన్నారు...

# మధ్యాహ్న భోజన పథకం అమలుపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 15, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడలోని ఎల్‌బీఎస్ నగర్‌లోని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్.. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పోషక విలువలతో కూడి, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఉందో లేదో చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మమేకమైన కలెక్టర్.. వారికి రోజూ అందుతున్న భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

కొన్ని సూచనలు స్వీకరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా పురోగతిపై కీలక ప్రభావం చూపుతుందని పేర్కొన్న కలెక్టర్ లక్ష్మీశ ప్రతి పాఠశాలలో ఈ పథకం సమర్థవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ఏ చిన్న లోపం ఉన్నా సహించబోమని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు...

# ఇంటర్‌లో మెరిసిన ప్రతిభ.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..




విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 15, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా అధికార యంత్రాంగం తరఫున జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుభాభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారమిక్కడ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 34,510 మంది విద్యార్థులు హాజరుకుగా 29,103 మంది (84 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 36,151 మంది విద్యార్థులు హాజరుకాగా 31,453 మంది (87 శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తంమీద 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొదటి సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణతతో ఎన్‌టీఆర్ జిల్లా రాష్ట్రంలో నాలుగో ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణతతో మూడో ర్యాంకు సాధించినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐవో) బి.ప్రభాకరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులతో పాటు పటిష్ట ప్రణాళికతో విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకులకు, అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని.. సప్లిమెంటరీ పరీక్షలను ఒక మంచి అవకాశంగా తీసుకుని మరింత కృషితో సిద్ధమైతే కచ్చితంగా విజయాన్ని అందుకోగలరన్నారు. విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పి, ప్రోత్సహించాలని కోరారు. ఒక పరీక్ష ఫలితం జీవితాన్ని నిర్ణయించదు.. పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి ఒక్కరికీ విజయావకాశాలు ఉంటాయని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం..చెరుకూరి తిరుపతిరావు.

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సూచనలతో గుంటూరు పశ్చిమ అసెంబ్లీ 4 వ మండలంలో స్థానిక యోగి భవన్, ఆరండల్ పేట నందు మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జరుగుతున్నవి. ఈ ప్రశిక్షణలో 6 వ కాలాంశమైన "కార్య విస్తరణ బూత్ మేనేజ్మెంట్" కాలాంశమునకు బిజెపి రాష్ట్ర మీడియా కో కన్వీనర్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ కాలాంశమునకు ముఖ్య వక్త అయిన పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ కార్యకర్త పార్టీని బలోపేతం చెయ్యాలని సంక్షేమ ఫలాలను కింద స్థాయి వరకు అందేలా చేసి దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతాన్ని సఫలీకృతం చేయడమే బిజెపి కార్యకర్త ధ్యేయంగా పని చెయ్యాలని సూచించారు. అలాగే పోలింగ్ బూత్ మేనేజ్మెంట్ ఏవిధంగా ఉంటుంది పోలింగ్ బూత్ లోని ఓటర్ లను కలిసి వారు అక్కడే ఉంటున్నారో లేదో చెక్ చేసుకుంటూ కొత్త ఓటర్ లను చేర్చుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్ళటమే బి ఎల్ ఏ 2 పని విధానం అని సూచించారు. ఈ కాలాంశానికి అధ్యక్షత వహించిన వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత కార్యకర్తలదే అని ఆ విధంగా కార్యకర్తలు తమ పని తీరు మెరుగు పరచుకోవాలని ఆ విధంగా తీర్చిదిద్దటం కోసమే జాతీయ




రాష్ట్ర స్థాయిలలో ఈ ప్రశిక్షణా సమావేశములు జరుగుతున్నాయి అని కార్యకర్తలను ఉత్తేజితులను చేశారు. మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈశిక్షణా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భజరంగ్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి మంచళ్ళ అశోక్, పెద్దింటి కృష్ణ చైతన్య, పెమ్మరాజు సుధాకర్, అవంతిష్ జైన్, చేగు నాగేశ్వరరావు, మనోహర్, జితేంద్ర గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందరాజుల రాజ్యలక్ష్మి, రమాదేవి, శ్రీకల్యాణి , ధనలక్ష్మి , సనత్ కుమార్, సురేష్, రమేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో నిర్లక్ష్యంపై టిపిబిఓ సస్పెండ్, టిపిఓ, ఏసిపీలకు షోకాజ్ నోటీసులు జారీ...కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, గుంటూరు నగరంలో అక్రమ, అనధికార నిర్మాణాలపై ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తమ దృష్టికి వచ్చిన అనధికార కట్టడాలపై 98499 08391 కు తగిన వివరాలతో ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ఏటుకూరు రోడ్‌లోని కమ్మ శేషయ్య గ్రౌండ్ ప్రాంతంలో బేస్‌మెంట్ మరియు లింటెల్ స్థాయిల వరకు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, అడ్డుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత క్షేత్ర స్థాయి అధికారి అయిన టిపిబిఓ (ఇంచార్జి) ఎస్కే రసూల్ ని విధుల నుండి సస్పెండ్, పర్యవేక్షణ అధికారులైన ఏసిపీ జకీరా, టిపిఓ శ్రీనివాసరావులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో అనధికార, అక్రమ కట్టడాలపై ఉపేక్షించేది లేదని, ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అటువంటి వాటిని నిర్మాణ దశలోనే అడ్డుకొని, తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లానింగ్ కార్యదర్శులు ప్రతి రోజు తమ సచివాలయం పరిధిలో పర్యటిస్తూ అనధికార, అక్రమ కట్టడాలు




జరగకుండా చూడాలని, లేకుంటే వారే భాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియామకం..






గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియమితులైన సందర్భంగా నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఎమ్మెల్యే చూపుతున్న అంకితభావం, ప్రజాసేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషి కారణంగానే ఈ గౌరవం దక్కిందని నేతలు అభిప్రాయపడ్డారు.

భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి శుభాకాంక్షలు తెలిపారు.

# టీడీపీ రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్‌గా ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 15 : చిలకలూరిపేట : తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం ప్రకటించిన రాష్ట్ర కమిటీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును రాష్ట్ర జోనల్ కో–ఆర్డినేటర్‌గా నియమించింది. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం

గత 30 ఏళ్లుగా ప్రత్తిపాటి పుల్లారావు తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజకీయాల్లో ఎన్నో సవాళ్లు ఎదురైనా క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగి పార్టీ విశ్వాసాన్ని సంపాదించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆప్తుడిగా కూడా గుర్తింపు పొందారు.

కష్టకాలంలో పార్టీకి అండగా

టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా ఆయన పార్టీ కోసం



నిరంతరం శ్రమించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి కేడర్‌ను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కష్టకాలంలో నాయకులు, కార్యకర్తలను ఏకం చేస్తూ పార్టీకి బలంగా నిలిచారు.

చిలకలూరిపేటలో బలమైన పట్టుదల

చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి తన రాజకీయ ప్రభావాన్ని చాటుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పొందారు. రాష్ట్ర స్థాయి పదవి దక్కడంపై చిలకలూరిపేటలో టీడీపీ శ్రేణులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుభవం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం వారి అభివృద్ధికి చేయిచేయికలుపుదాం.సిస్టర్ విద్యా






గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ విద్యా ఆద్వర్యంలో బుధవారం ఉదయం తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామ పంచాయతీ నందు గ్రామస్థాయి బాలలరక్షణ, పరిరక్షణా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిస్టర్ వసుంధర మాట్లాడుతూ బాలబాలికల రక్షణ,వారి అభివృద్ధి కోసం మేము 4 మండలాలలో పని చేస్తున్నాం అని ముఖ్యంగా ఆడపిల్లల భద్రత,రక్షణ వారి అభివృద్ధికోసం కోసం పని చేయుటలో మా సంస్థ ఎప్పుడు ముందుంటుందని తాడేపల్లి మండలంతో పాటు మంగళగిరి,పెదకాకాని, తుళ్ళూరు ఈ నాలుగు మండలాలలో కూడా మేము బాలల హక్కుల గురించి, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, వివరిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మాతో పాటు గ్రామ స్థాయిలో కూడా ఒక కమిటీ ఉంటే సమాజంలో ఆడపిల్లల పై జరిగే లైంగిక దాడులు,వేధింపుల నుండి రక్షించటానికి,ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు , చట్టాల గురించి అవగాహన కల్పించటానికి అనువుగా ఉంటుందని ముక్యంగా ఈ రోజులలో చిన్నపెద్దా తేడా లేకుండా తెలియకుండా అందరూ మోసగించబడుతూ ఆర్థికంగా నష్ట పోతున్నటువంటి సైబర్ దాడుల గురించి చైతన్యం కల్పిస్తూ ప్రజలందరిలో చైతన్యం కల్పిస్తున్నాం అని మన గ్రామంలో బాలలరక్షణ కమిటీ ఏర్పాటు చేయటం ఈ మంచి కార్యక్రమానికి మీరందరూ కలిసి రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తర్వాత గ్రామ సచివాలయం సెక్రటరీ జే.అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు తరాల నిర్మాణ, రేపటితరం పౌరులైన బాలల అభివృద్ధి కోసం ఇలాంటి ఒక కమిటీ ఏర్పాటు చేయటం చాలా మంచి ఉద్దేశం ఇందులో ప్రభుత్వాన్ని కూడా కలుపుకొని పోవటం అనే ఆలోచన చాలామంచి విషయం అని మన గుండెమెడ గ్రామంలోని పిల్లల కోసం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ తోపాటు మనమందరం కలసి మొదట మంచి స్పర్శ ,చెడు స్పర్శ గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి తెలియజేయాలని మన గ్రామాన్ని బాలల హింసా రహిత, బాలల స్నేహ గ్రామంగా తయారు చేయటానికి మనమందరం చేయి చేయి కలుపుదాం అని పిలుపునిచ్చారు.తరువాత అత్తోట పోతురాజు సంస్థ సిబ్బంది మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా నిర్లక్ష్యానికి,హింసకు,దోపిడికి గురయ్యేది పిల్లలే అటువంటి పిల్లల ప్రాథమిక హక్కులు పొందుకోలేక పోవటానికి ఉన్న ప్రతీ అడ్డంకి తొలగించాలని పిల్లలు తల్లిదండ్రులు వేసే ప్రతి అడుగూ క్షుణ్ణంగా గమనిస్తూ ఉంటారని పిల్లలకు మనం ఏది నేర్పిస్తే అదే పాటిస్తారని సమాజంలో పిల్లల పాత్ర సంక్లిష్టమైనది ఉంటోంది అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలు మరియు యువత సమాజంలో చురుకైన భాగస్వాములుగా ఉండాలనే మరియు తమ గొంతును వినిపించాలనే తమ కోరికను ప్రదర్శిస్తూనే ఉండాలనేదే మా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని సమాజ అభివృద్ధిలో పిల్లలే అత్యంత కీలకమైన వనరుగా ఉంటున్నారని వారి శ్రేయస్సు, అభివృద్ధి మరియు విద్యకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది అని వాటి గురించి మనం తెలుసుకొని పిల్లలకు నేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం,హెల్త్ డిపార్ట్ మెంట్,గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ ,గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు సచివాలయం సిబ్బంది స్థానిక ఆషా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

ఆచంట : పెన్ పవర్, ఏప్రిల్, 14: నక్కల కాల్వలో మట్టి అక్రమ తవ్వకాల వల్ల గట్టు గల్లంతయ్యే పరిస్థితి ఏర్పడిందని, తక్షణం తవ్వకాలను ఆపాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు బుధవారం మండుటెండలో ధర్నా నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టి వందలాది టిప్పర్లలో మట్టిని తరలించకపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రైతులు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా టెంట్ వేస్తుండగా పోలీసులు రంగంలోకి దిగి కూల్చివేయడంతో కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. చేసేదేమీలేక సుమారు 45 మంది రైతులు మండుటెండలో రహదారిపైనే బైఠాయించి ఆందోళన కొనసాగించారు. మట్టి తవ్వకం కారణంగా భవిష్యత్తులో నక్కల డ్రెయిన్ పరివాహక ప్రాంతంలో ముంపు తప్పదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. 15 అడుగుల లోతులో జెసిబితో మట్టి అక్రమ తవ్వకాలు చేయడంతో భారీ గోతులు ఏర్పడ్డాయని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనివల్ల గట్టు బలహీనపడి వరదల సమయంలో వాహనాలు యంత్రాలు రాకపోకలకు అవకాశం ఉండదని గట్టును సరి చేయకుంటే ముంపు ముప్పు తప్పదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలను కట్టడి చేయడంతోపాటు సంబంధిత బాధ్యుల నుంచి సొమ్ము రికవరీ చేయాలని, వాహనాలు యంత్రాలను సీజ్ చేయాలని తహశీల్దార్ ఎం.సోమేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో పరిశీలించి మట్టి తవ్వకాలు నిలిపేశామన్నారు. తదుపరి చర్యల కోసం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. అక్రమ మట్టి తవ్వి తరలించిన కారణంగా ఏర్పడిన 15 అడుగుల లోతు గుంటలో మనుషులు, పశువులు పడితే జల సమాధి అయ్యే పరిస్థితి ఉందని, ఈ నేపథ్యంలో తరలించిన మట్టిని తిరిగి గుంతల్లో పూడ్చాలని డిమాండ్ చేశారు. పోలీసులకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకుని కేసులు బనాయించడం అన్యాయమని రైతులు వాపోయారు. కార్యక్రమంలో రైతులు నెక్కంటి సుబ్బారావు, నెక్కంటి సత్తిబాబు, నెక్కంటి సతీష్, వెంకటేశ్వర సత్యనారాయణ, నాగ నవీన్, మేక వెంకట్రావు, వైట్ల సత్యనారాయణ, నాము సత్యనారాయణ, ఎస్ఆర్.గాంధీ, సిహెచ్.శ్రీనివాసరావు, ఎన్.రామకృష్ణ, రాఘవులు, నెక్కంటి వెంకట్రావు, దొరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సేవామూర్తి నాగసరపు సుబ్బరాయ గుప్తా 65వ జన్మదిన వేడుకలు

నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 15: నరసరావుపేట పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త, సేవా ప్రదాత, శారదాంబ జ్యూలరీస్ అధినేత, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా 65వ జన్మదిన వేడుకలు బుధవారం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గుప్తా నివాసం మరియు వ్యాపార సంస్థ వద్దకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గోల్డ్ వ్యాపార వర్గాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో చిరస్మరణీయ సేవలు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో పట్టణ అభివృద్ధికి గుప్తా చేసిన కృషి ప్రత్యేకంగా నిలిచింది. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, పట్టణ పరిశుభ్రత వంటి అంశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా ఆయనకు విశేష ఆదరణ లభించింది. శారదాంబ జ్యూలరీస్ ద్వారా నరసరావుపేటలో గోల్డ్ వ్యాపార రంగానికి కొత్త ప్రమాణాలు తీసుకువచ్చారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంతృప్తిని ప్రధానంగా తీసుకుని వ్యాపారం నిర్వహిస్తూ, అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. వ్యాపారంలో నైతిక విలువలను పాటిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. అనంతరం సుబ్బరాయ గుప్తా తనయులు రూపేష్







గుప్తా, రాందేవ్ గుప్తా తండ్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, పేద విద్యార్థులకు సహాయం, వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి తమ వంతు చేయూత అందించారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు అయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన సేవా స్ఫూర్తి మరింత విస్తరించి, సమాజానికి ఇంకా సేవలు అందించాలని కోరుకున్నారు. ప్రజలతో మమేకమై, అభివృద్ధి మరియు సేవలను జీవిత లక్ష్యంగా తీసుకున్న నాగసరపు సుబ్బరాయ గుప్తా మరిన్ని జన్మదినాలు ఇలాగే ప్రజల మధ్య ఆనందంగా జరుపుకోవాలని కుటుంబ సభ్యులు, అభిమానులు, పట్టణ ప్రజలు ఆకాంక్షించారు.

# నరసరావుపేటలో ఘనంగా జన్మదిన వేడుకలు

## జననేత నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పుట్టినరోజు వేడుకలు










నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 15: నరసరావుపేట నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజల క్షేమం కోరుకునే ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పుట్టినరోజు వేడుకలు బుధవారం నాడు నియోజకవర్గవ్యాప్తంగా పండుగలా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి అరవింద్ బాబు కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసరావుపేటలో కోలాహల వాతావరణం నెలకొంది. కార్యకర్తల మధ్య అరవింద్ బాబు కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం పుట్టినరోజును పురస్కరించుకుని పలుచోట్ల అన్నదానాలు, పండ్లు పంపిణీ మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, మహిళలు ఆయనకు మంగళహారతులు ఇచ్చి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ప్రజల సేవలోనే పరమార్థం వెతుక్కుంటూ, నరసరావుపేట అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అరవింద్ బాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రజలు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నాం అన్నారు.

# రాష్ట్ర టీడీపీ కార్యదర్శిగా కరీముల్లా

## సత్కరించిన పట్టణ పార్టీ విభాగం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 15 : చిలకలూరిపేట : మార్కెట్ యార్డ్ చైర్మన్ టీడీపీ నాయకులు కరీముల్లాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం . ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమత్ ఖాన్ నేతృత్వంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో కరీముల్లాను ఘనంగా సత్కరించారు.ఆయనకు దృశ్యాలువాతో సత్కరించి పార్టీ తరపున ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా మిస్సింగ్ కేసు.. పోలీస్ దర్యాప్తులో హత్య జరిగినట్లుగా నిర్ధారణ..జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్...



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 15, పాత గుంటూరు యాదవ బజారు లో నివాసం ఉండే వెంకాయమ్మ తన చిన్న కూతురు రమాదేవి కనపడట్లేదు అనీ పాత గుంటూరు పోలీసులకు పిర్యాదు చేసింది... దర్యాప్త చేపట్టిన పాత గుంటూరు పోలీసులు సంఘం జాగర్లమూడి కాలువలో మహిళా మృతదేహం ఉంది అన్న సమాచారంతో దర్యాప్త చేపట్టారూ... మృతురాలు పాత గుంటూరులో మిస్సింగ్ అయిన ఆకుల రామదేవిగా గుర్తించారూ... ఆకుల రమాదేవి భర్త శ్రీనివాస్ చనిపోవడంతో ఎనముల సురేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉంది... సురేష్ లాయర్ గా గుంటూరు లో ప్రాక్టీస్ చేస్తున్నాడు.. రమాదేవి కి గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తానని సురేష్ నమ్మబలికి 25 లక్షలు దాకా రమాదేవి నుండి కాజేశాడు... రమాదేవి ఇచ్చిన డబ్బులు కోసం సురేష్ తో గొడవ పడటంతో పథకం ప్రకారం రమాదేవి నీ సురేష్ మరియు అతని స్నేహితుడు కొల్లిపర శేఖర్ హత్య చేశారు..

. శ్రీశైలం వెళ్దాం అనీ నమ్మబలికి రమాదేవి నీ పిలిపించి కర్రతో తలపై కొట్టి హత్యచేశారు... మృతదేహాన్ని సంఘం జాగరలమూడి కాలువలో పడివేసి వెళ్లిపోయారు... ముద్దాయిలు నేరం ఒప్పుకోవడంతో ఇద్దరు నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నాం...

# కలెక్టర్ ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 15: బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు అందరు ఈ రోజు జిల్లా కలెక్టర్ గ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది బాపట్ల జిల్లా కోర్టు లు నూతన భవనము లు కాంప్లెక్స్ నిర్మాణం కొరకు తగిన స్థలం సేకరణ విషయం గురించి మరియు అడ్వకేట్స్, బార్ అసోసియేషన్ అవసరం లు గురించి జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నందు కు వారి అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఉపాధ్యక్షులు కె రవి బాబు, ప్రధాన కార్యదర్శి సి. ప్రేంచంద్, పూర్వ అధ్యక్షులు కె.అవినాష్,

మరియు వై. నరేష్, డి. హెచ్. బెంజ్,బి.స్టాన్లీ, ఎం, శ్యామల దేవి, ఏ. మాధురి,బి. నాగప్రసాద్, వై. రామకోటి, పి.మురళి కృష్ణ,, ఇతర అడ్వకేట్స్ పాల్గొన్నారు.అట్లాగే జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఉమామహేశ్వర రావు ని కూడా కలిసి వివిధ అంశాలు పైన వారి తో జరిగిన చర్చ లు నకు జిల్లా ఎస్. పి సానుకూలంగా స్పందించి నందు కు వారికి ధన్యవాదములు.

# ఇంటర్ ఫలితాల్లో చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

పెన్ పవర్ చల్లపల్లిఏప్రిల్ 15 2025-26. విద్య సంవత్సరంనకు సంబంధించి ఫిబ్రవరి మరియు మార్చ్ లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు 15.04.2026. న విడుదల కాగా చల్లపల్లి లోని విజయ క్రాంతి జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 470. మార్కులకి గాను 466. మార్కులు సాధించి మొదటి స్థానం లో నిలచిన మా విద్యార్థిని వీరంకి శశి కల , తండ్రి. కృష్ణ ప్రసాద్ చల్లపల్లి రెండవ స్తానం లో 465. మార్కులు సాధించిన మా విద్యార్థినులు కోడి సౌమ్య, తండ్రి సతీష్ శ్రీకాకుళం తలుపుల వర్షిత, తండ్రి. పూర్ణ చంద్ర రావు భోగిరెడ్డిపల్లి దర్శే హర్షన్విత , తండ్రి చంద్ర శేఖర్ గూడపాడు 2025-26. విద్య సంవత్సరం లో నూతనంగ ప్రారంభించిన బైపీసీ గ్రూప్ లో 455. కు 450. మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన మా విద్యార్థిని జంపన ప్రజ్ఞ కీర్తన, తండ్రి నీలకంటేశ్వరరావు నాదెల్లవారిపాలెం రెండవ స్తానం 449. మార్కులు సాధించిన మా విద్యార్థిని మోర్ల హారిక తండ్రి. అంకబాబు పురిటిగడ్డ మొదటి జ.జు.సి లో మొదటి స్థానం లో 500. మార్కులకు 487. మార్కులు సాధించిన మా విద్యార్థిని బిట్రా భువనేశ్వరి తండ్రి . నగేష్ చల్లపల్లి రెండవ స్తానం 485 మార్కులు సాధించిన మా విద్యార్థి సొంగ జీవన్ జాస్పర్ , తండ్రి శ్రీనివాసరావు చల్లపల్లి ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ లో అత్యధికంగా మొదటి స్తానం లో నిలిచి 1000. మార్కులకు 990. మార్కులు సాధించిన మా విద్యార్థులు మత్తి ఓజస్విత, తండ్రి రాంబాబు అరజావారిపాలెం గొరిపర్తి ప్రణతి, తండ్రి వెంకటేశ్వరావు చల్లపల్లి రెండవ స్తానం 989 మార్కులు సాధించిన మా విద్యార్థిని సుధని పుర్విత, తండ్రి వెంకట రమణ చింతలమడ C.E.C. లో 1000. మార్కులకు 953. మార్కులు సాధించిన మా విద్యార్థిని సయ్యద్ హస్నాథ్, తండ్రి జహీర్ చల్లపల్లి

సబ్జక్ట్స్ వారీగా అత్యధిక మార్కులు

సంస్కృతం - 99./100.

తెలుగు - 100./100.



MORLA HARIKA



GORIPARTI PRANATHI

ఇంగ్లీష్ -98./100.

ఎకనామిక్స్ - 100./100.

సివిక్స్ - 100./100.

కామర్స్ - 100./100.

మొదటి సంవత్సరం మాథెమాటిక్స్ - 100./100.

ఫిజిక్స్ - 85./85.

కెమిస్ట్రీ - 85./85.

రెండవ సంవత్సరం మాథెమాటిక్స్ బా. - 75./75.

మాథెమాటిక్స్ ఎ. - 75./75.

ఫిజిక్స్ - 60./60.

కెమిస్ట్రీ - 60./60.

అత్యధికంగ 97. శాతం మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.

# మన ఊరు మన జెండా కార్యక్రమం






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 15. కడప జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కడప జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కడప జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వినయ్ నారాయణ పాల్గొని కిసాన్ మోర్చా గ్రామ కమిటీలు మరియు మన ఊరు మన జెండా కార్యక్రమం మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కిసాన్ మోర్చా ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని మరియు రాబోయే రోజులలో జిల్లాలో కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ చంద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి రామచంద్ర రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి మరియు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ సి.యం రేఖా గుప్తా --ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు.



తిరుపతి క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,ఏప్రిల్ 15. :తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుధవారం ఉదయం ఢిల్లీ సి.యంరేఖా గుప్తా కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. వారికి బిజెపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి తిరుచానూరు బిజెపి నాయకులు వెంకటేష్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డితదితరులు, ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ముందుగా ధ్వజ స్తంభమునకు మొక్కుకుని,అనంతరం మూలమూర్తిని దర్శించుకున్నారు.దర్శనానంతరంఆశీర్వాద మండపంలో వేద ఆశీర్వాదం,అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వెలుపల బిజెపి నాయకులు ముఖ్య మంత్రిని సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణ,అర్చకులుబాబుస్వామి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సింహాచలం భక్తుల భద్రత కోసం ఏఐ

**విశాఖపట్టణం, ఏప్రిల్ 14, పెన్ పవర్:** సింహాచలం అప్పన్న ఆలయంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల భద్రత కోసం తొలిసారిగా ఏఐ వినియోగించనున్నట్లు అనిత తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రతా
ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.సింహాచలం చందనోత్సవా నికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. సింహాచలం అప్పన్న ఆలయంలో ఏప్రిల్ 20వ తేదీన చందనోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అప్పన్న నిజరూప దర్శనం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో భక్తులకు నిజరూప దర్శనం టికెట్లు జారీ చేస్తున్నారు. చందనోత్సవానికి ఈ ఏడాది సుమారుగా రెండు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేప థ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భక్తుల భద్రత కోసం సింహాచలం ఆలయంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించాలని అధికారులు నిర్ణయించారు.మరోవైపు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట వేయనున్నట్లు అనిత తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సింహాచలం ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వంగలపూడి అనిత వెల్లడించారు.అలాగే
ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సింహాచలం కొండపై పది చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని.. నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి అనిత తెలిపారు.రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆలయం వద్ద అందుబాటులో
ఉంచాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, స్వామివారి నిజరూప దర్శనం , ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట?్న హోం మంత్రి వివరించారు. సింహాచలం చందనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మరోవైపు చందనోత్సవం సందర్భంగా సింహాచలంలో గంధం అరగతీత కార్యక్రమానికి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆలయ ఆచారం ప్రకారం గంధం అరగతీత కార్యక్రమం మూడు రోజులు కొనసాగు తుంది. గంధం అరగతీత కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మతమార్పడులకు వ్యతిరేకంగా రఘురాముడి గళం

**ఏలూరు, ఏప్రిల్ 15, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు.తన సొంత నియోజకవర్గంలో
శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు.రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది.

## పాత, మోతలతో వైసీపీ నేతలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15, పెన్ పవర్:** సాధారణంగా రాజకీయాల్లో విమర్శలు కామన్. అయితే గతం మాదిరిగా సిద్ధాంతపరంగా పార్టీలో కొనసాగే వారు తక్కువ. కానీ ఒక పార్టీలో కొనసాగాలంటే ప్రత్యర్థి పార్టీ నేతపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయాలి. అటువంటి పరిస్థితి నేటి రాజకీయాల్లో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అదే నేతలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు మాజీ మంత్రులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో వారు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు జగన్మోహన్ రెడ్డి పై చాలా కామెంట్లు చేశారు. ఆయన పై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను గుర్తు చేస్తూ టిడిపి కూటమి జగన్మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డికి మించి ఓ ఇద్దరు మాజీ మంత్రులు చాలా బాధపడుతున్నారు. వారే బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో జగన్మోహన్ రెడ్డి పై ధర్మాన తో పాటు బొత్స చాలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైసీపీ ఏర్పాటు చేసుకున్నారు జగన్. ఆ సమయంలో చాలామంది నేతలు జగన్ వెంట అడుగులు వేశారు. కానీ బొత్స తో పాటు ధర్మాన కాంగ్రెస్ పార్టీలో ఉండిపోయారు. ఎందుకంటే అప్పటికే ధర్మాన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారు. బొత్స సత్యనారాయణ అయితే పార్టీలో టాప్ 5 లో ఉండేవారు. పైగా ఉమ్మడి రాష్ట్రానికి పిసిసి అధ్యక్షుడిగా కూడా ఉండేవారు. అయితే ఈ ఇద్దరు నేతలు జగన్మోహన్ రెడ్డి పై చెయ్యని వ్యాఖ్యలు అంటూ లేవు. ఆయన వ్యాపారాలపై మాట్లాడారు. నేర ప్రవృత్తి పై వ్యాఖ్యలు చేశారు. దాదాపు వైసీపీ ఆవిర్భావం నుంచి 2014 ఎన్నికల వరకు ఈ ఇద్దరు నేతలు చేయని వ్యాఖ్యలు అంటూ లేవు.జగన్మోహన్ రెడ్డి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి రంగంలోకి దిగింది. మేం చెప్పే కంటే.. వైసీపీలో ఉన్న బొత్స, ధర్మానలు చెప్పినవి ఇవి అంటూ పాత మీడియా క్లిప్పింగులు తీసి మరి చూపిస్తున్నారు టిడిపి నేతలు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాత క్లిప్పింగులు తీసి వీరి విమర్శలను మీడియా ముందు ప్రదర్శించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఒక లక్ష్యంఉన్నట్టు కనిపిస్తోంది. జగన్ వైఖరి గురించి సొంత పార్టీ వారి అభిప్రాయం చెప్పించే ప్రయత్నం ఒకటి కాగా.. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై జగన్ అనుమానపు చూపులు చూసేలా చేయాలన్నదిప్రణాళికగా కనిపిస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా ఇప్పుడు జగన్ కంటే ధర్మాన, బొత్స ఇరకాటంలో పడుతున్నారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి దీనిని వ్యక్తిగతంగా తీసుకుంటే మాత్రం తమ పొలిటికల్ లైఫ్ క్లోజ్అవుతుందని భయపడిపోతున్నారు. అనుచరుల వద్ద ఇదే మాటలు చెప్పి వణికిపోతున్నారు.

## దువ్వాడ స్థానంలో వాణికే అవకాశం

**విజయనగరం, ఏప్రిల్ 15, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేసింది. వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీ ఆయనను దూరం పెట్టింది. అయితే ఆయన తిరిగి వైసీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవి వర్కౌట్ అయ్యేలా లేవు. ధర్మాన సోదరులతో పాటు దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులంతా దువ్వాడ శ్రీనివాసుని వ్యతిరేకిస్తున్నారు. సామాజిక వర్గ కోణంలో చూపి తమ్మినేని సీతారాం ద్వారా ప్రయత్నాలు చేశారు దువ్వాడ. కానీ ఆ ప్రయత్నలేవి వర్కౌట్ కాలేదు. దీనికి తోడు దువ్వాడ శ్రీనివాస్ వాణి ఇప్పుడు వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తద్వారా దువ్వాడ శ్రీనివాస్ దూకుడుకు ఆమె బ్రేక్ వేసినట్టు కనిపిస్తున్నారు. జిల్లా పార్టీ పెద్దల ప్రోత్సాహంతోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన దువ్వాడ శ్రీనివాస్ వైసీపీ పెద్దలపై రగిలిపోతున్నట్లు సమాచారం.దువ్వాడ వాణి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఒక విధంగా వాణి కుటుంబం వల్లే దువ్వాడ శ్రీనివాస్ కు ఆ పేరు వచ్చింది. టెక్కలి ఎంపీపీ తో పాటు జడ్పిటిసి గా కూడా ఉన్నారు వాణి. మొన్నటి ఎన్నికల్లో ఆమెకు ముందుగా టికెట్ ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరి నిమిషంలో దువ్వాడ శ్రీనివాస్ కు ఇచ్చారు. అయితే ఎన్నికల అనంతరం దువ్వాడ కుటుంబంలో రేగిన వివాదం గురించి అందరికీ తెలిసిందే. అప్పట్లోనే వాణి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దువ్వాడ శ్రీనివాస్ లాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అయితే ఆ నిర్ణయం ఆలస్యంగా తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేశారు. అయితే తిరిగి పార్టీలోకి దువ్వాడ చేరుతానని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ధర్మాన సోదరులపై మాత్రం అనుచిత వ్యాఖ్యలు తగ్గించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ కు చెక్ చెప్పేందుకు దువ్వాడ వాణి రంగంలోకి దిగారు.దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు వాణికి అప్పగిస్తారని అంత ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా పేరాడ తిలక్ కు ఇచ్చారు. అయినా సరే దువ్వాడ వాణి జిల్లా వైసీపీ పెద్దలతో మంచి సంబంధాలు నడుపుతూ వచ్చారు. అయితే టెక్కలిలో కింజరాపు అచ్చెనాయుడుకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిపారని.. దిష్టిబొమ్మను దహనం చేశారని పోలీసులు పేరాడ తిలక్ ను అరెస్టు చేశారు. ఆ సమయంలో వైసీపీ నేతలు టెక్కలిలో ఆందోళన
చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట వాణి బైఠాయించారు కూడా. టెక్కలి వైసీపీలో మరోసారి దువ్వాడ శ్రీనివాస్ కు ఛాన్స్ ఇవ్వకూడదని.. ఆయనను తిరిగి పార్టీలో చేర్చకూడదని.. టెక్కలిలో తిలక్ ను గెలిపిస్తే
నామినేటెడ్ పోస్టు వాణికి ఇస్తామన్న ఆఫర్ తోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఆమె సైతం దువ్వాడ శ్రీనివాసును పొలిటికల్ గా క్లోజ్ చేయాలని గట్టి సంకల్పంతో ఉన్నట్లు సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# రాజ్యసభకు ఊహించని పేర్లు

**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి
కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు.ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్ కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్




అధిపతి ఎల్లా కృష్ణా పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నామలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుంటారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.

# డీలిమిటేషన్ లెక్క ఇదేనా

**విజయవాడ, ఏప్రిల్ 15, పెన్ పవర్:** నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఏప్రిల్ 16న డీలిమిటేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. బిల్లులో చేసిన ప్రతిపాదన ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సంఖ్య 850కి పెరగనుంది. లోక్‌సభ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో ఎమ్మెల్యేల సీట్లు కూడా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో ఎన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయనేదీ ప్రస్తుతం ఆసక్తికరంగా
మారింది.దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 16వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండటంతో ఈ అంశం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలను 815 వరకు పెరగనున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 35 వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850 వరకూ పెరగొచ్చని సమాచారం. ఇదే సమయంలో ఎంపీ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యే సీట్లు ఎంతకు పెరగవచ్చనేదీ ఆసక్తికరంగా మారింది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సామర్థ్యం ప్రస్తుతం 175గా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 263కు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఉన్న స్థానాలకు 88 సీట్లు అదనంగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే మొత్తం శాసనసభ స్థానాలలో 87 సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభ స్థానాల విషయానికి వస్తే ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్య 25. డీలిమిటేషన్ తర్వాత ఈ సంఖ్య 37 లేదా 38కి పెరగవచ్చని అంచనా. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ఇందులో 12 నుంచి 13 ఎంపీ సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి.అలాగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే స్థానాల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం ఏపీలో 29 శాసనసభ స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. అలాగే ఎస్టీలకు7 శాసనసభ స్థానాలు కేటాయించారు. తిరుపతి, చిత్తూరు, బాపట్ల, అమలాపురం లోక్‌సభ స్థానాలను ఎస్సీలకు, అరకు లోక్‌సభ సీటును ఎస్టీలకు రిజర్వు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా 26 నుంచి 39కి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# పక్కా వ్యూహాలతో తమ్ముళ్లు..

**విజయవాడ, ఏప్రిల్ 15, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు అటాక్ అనేది ఆ పార్టీ స్ట్రాటజీ కాదు. రాజకీయ విమర్శలు వస్తే దానికి ధీటైన కౌంటర్ ఇవ్వడమే ఆ పార్టీ నేతలు చేసే పని. కానీఇటీవల పరిణామాలు చూస్తుంటే మాత్రం ముందే టిడిపి మంత్రులు అటాక్ చేయడం చూస్తుంటే మాత్రం ప్రత్యేక వ్యూహం ఉన్నట్టు అర్థమవుతుంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన తర్వాతరకరకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. సరిగ్గా అదే సమయంలో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సెగలు పుట్టించాయి. అయితే ఆయన ఒక్కడే కాదు. ఆతరువాత మంత్రి పయ్యావుల కేశవ్. అటు తరువాత మంత్రి వంగలపూడి అనిత, చివరకు నిమ్మల రామానాయుడు.. ఇలా అంతా వరుసగా మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు.మునుపెన్నడూ లేని విధంగా టిడిపి మంత్రులు ఈ తరహా అటాక్ చేయడం వైసీపీకి నిద్ర పట్టడం లేదు.సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువగా కౌంటర్ అటాక్ ఉంటుంది. దీనిపైనైనామూకుమ్మడి దాడి ఆ పార్టీ పుణ్యమే. అది వారికి అలవాటైన విద్య కూడా. కానీ టిడిపి మాత్రం అలాంటి విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడమే. అదేపనిగా దానిని లాగి బయటకు ప్రచారంచేయడం ఉండదు. కానీ ఫస్ట్ టైం టిడిపి మంత్రులు అటాక్



చేయడం ప్రారంభించారు. తండ్రి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంత ఆరాటపడ్డారు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీలోఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఏవిధంగా మాట్లాడారు అన్న విషయాలను గుర్తు చేస్తూ అచ్చెనాయుడు చేసిన కామెంట్స్ ఏపీ పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. తరువాత అదే స్థాయిలో మాట్లాడారు
పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత. చివరకు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా హత్య గురించి ప్రస్తావిస్తూ వైసిపి పై విమర్శలు చేశారు.అయితే ఈ మొత్తం పరిణామాలతోమావిగన్
రాజధాని ప్రతిపాదన హైలెట్ అయింది. దానికి వ్యతిరేక ప్రచారం తోడైంది. వాస్తవానికి మావిగన్ పై వచ్చిన వ్యతిరేకతను.. అనుకూలంగా
మార్చుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మూడు నెలల పాటు దానికి టార్గెట్ పెట్టుకుంది. అదే పనిగా మావిగన్ ప్రచారం చేస్తే ప్రజల్లో క్రమేపి సానుకూలత వస్తుందని అంచనా వేసింది. కానీ ఈ విషయాన్ని గుర్తించిన టిడిపిమంత్రుల ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టింది. అలా ఆ కౌంటర్ పతాక స్థాయికి తీసుకెళ్లింది. మావిగన్ పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామనుకున్న వైసీపీ ఆశలను గండి కొట్టింది. పక్కావ్యూహంతోనే టిడిపి మంత్రుల కౌంటర్ అటాక్ అని అర్థమైంది.

## భారత జట్టు నుంచి రోహిత్, కోహ్లీ ఔట్..
# శత్రువులని కొని తెచ్చుకున్న గంభీర్..



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ గురించి మాజీ పేసర్ మునాఫ్ పటేల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించవద్దని భారత క్రికెట్ నియంత్రణ మండలి ( ని హెచ్చరించాడు. అది ఏమాత్రం ఇండియన్ టీమ్ కి మంచిది కాదని పేర్కొన్నారు. ఎందుకంటే, రోహిత్ శర్మ- విరాట్ కోహ్లీ లాంటి స్టార్ ఆటగాళ్లకు మొహమాటం లేకుండా 'నో' చెప్పే ధైర్యం ఒక్క గంభీర్‌కే ఉందని మునాఫ్ పటేల్ అభిప్రాయపడ్డారు. గంభీర్ ఉన్నది ఉన్నట్లు మాట్లాడే వ్యక్తి, జట్టు ప్రయోజనాల కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి ఆయన వెనుకాడరని మునాఫ్ పటేల్ వెల్లడించారు. జట్టులో క్రమశిక్షణను కాపాడటంలో గంభీర్ పాత్ర కీలకం, అతడ్ని తొలగిస్తే టీమ్ మేనేజ్‌మెంట్ కష్టమవుతుందని తెలిపారు. గౌతమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ అద్భుతమైన విజయాలు సాధించిందని చెప్పుకొచ్చాడు. గంభీర్ సారథ్యంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్, టీ20 ప్రపంచ కప్ వంటి మూడు ప్రధాన టోర్నీలను కైవసం చేసుకుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుతంగా రాణించినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌లో జట్టు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేకపోతున్నాయి పేర్కొన్నాడు. ప్రస్తుతం మునాఫ్ పటేల్ ఐపీఎల్ 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో, 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో 5వ స్థానంలో ఢిల్లీ కొనసాగుతోంది. ఒకవైపు గంభీర్ కోచింగ్ శైలిపై చర్చ జరుగుతుంటే, మరోవైపు మునాఫ్ పటేల్ లాంటి మాజీ ఆటగాళ్లు అతడికి అండగా నిలవడం ఆసక్తికరంగా మారింది.

# రోహిత్ శర్మ గాయంపై బిగ్ అప్‌డేట్.. ముంబై ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబై ఇండియన్స్ జట్టు ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచులో టార్గెట్ ఛేదనలో ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ గా మైదానం వీడాడు. దీంతో 241 రన్స్ ఛేదనలో ముంబై కేవలం 222 పరుగులకే పరిమితమైంది. అప్పటికి రోహిత్ 13 బంతుల్లో 19 రన్స్ చేశాడు. ఈ క్రమంలో రోహిత్ గాయంపై సర్వత్రా టెన్షన్ నెలకొంది. కానీ, అతడికి సంబంధించి మెడికల్ రిపోర్ట్ వచ్చింది. కండరాలు పట్టేయడంతో స్టేడియం వీడిన అతడు.. స్కానింగ్ తీయించుకున్నాడు. మెడికల్ రిపోర్ట్ ప్రకారం ఎలాంటి చీలిక లేదని తేలిపోయింది. దీంతో ముంబై ఇండియన్స్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పంజాబ్ కింగ్స్ జట్టుతో గురువారం (026, ఏప్రిల్ 16న) మ్యాచ్లో ఆడతాడో? లేదో అనేది ఇంకా గందరగోళంగానే ఉంది. గాయం మరీ పెద్దది కాకపోవడంతో ఫస్ట్ అనుకున్నట్లు మరిన్ని మ్యాచులకు మాత్రం దూరమయ్యే ఛాన్స్ లేదు. ఇవాళ సాయంత్రానికి రోహిత్ శర్మ ఫిట్ నెస్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అద్భుతమైన ఫామ్ లో ఉన్న రోహిత్ సేవలు జట్టుకి ఎంతో అవసరం. కనీసం అతడిని ఇంపాక్ట్ ప్లేయర్ గానైనా బరిలోకి దింపే అవకాశం ఉంటుందని ఐపీఎల్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఐపీఎల్లో ఒక ఫ్రాంచైజీ తరపున 6వేల రన్స్ చేసిన బ్యాటర్ గా హిట్ మ్యాన్ నిలిచాడు. ఈ సీజన్లో ముంబై నాలుగు మ్యాచుల్లో ఒకేఒక్క విజయం సాధించింది. ప్లేఆఫ్స్ కి చేరుకోవాలంటే ఇక నుంచి ప్రతి మ్యాచ్ గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు బ్యాటింగ్ లో ఫర్వాలేదనిపిస్తోన్న ఎంఐ.. బౌలింగ్ మాత్రం తేలిపోతోంది. స్టార్ పేసర్లు బుమ్రా, బౌల్ట్ ప్రభావం చూపించలేక, ఘోరంగా విఫలమవుతున్నారు.

# లక్నో ఙం ఆర్సీబీ మధ్య హై వోల్టేజ్ ఫైట్.. విన్నర్ మాత్రం ఆ జట్టే!



**హైదరాబాద్ పెన్ పవర్:** మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ లక్నో సూపర్ జయంట్స్ జట్లు కాసేపట్లో (2026, ఏప్రిల్ 15న) పోటీ పడబోతున్నాయి. గత మ్యాచ్‌లో ముంబైపై సాధించిన విజయంతో ఆర్సీబీ పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉండగా, లక్నో గత మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో ఓటమిని ఎదుర్కొని ఈ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. కాగా ఈరోజు జరిగే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అత్యధిక పరుగులు చేసే అవకాశం కనిపిస్తుంది. తన సొంత గడ్డ (చిన్నస్వామి స్టేడియం)పై ఈ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ ఇప్పటికే 97 పరుగులు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నాడు.

**విజేత ఎవరంటే?:**

ప్రస్తుత ఫామ్, హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను బట్టి చూస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జడీ) టీమ్ ఈ మ్యాచ్‌లో హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. గూగుల్ స్పోర్ట్స్ డేటా ప్రకారం.. ఆర్సీబీ గెలిచే అవకాశం 62.3 శాతం ఉండగా, లక్నో సూపర్ జెయింట్స్ గెలిచే అవకాశం 37.7 శాతం మాత్రమే ఉందని తెలిపింది.

**పిచ్ రిపోర్ట్:**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఎప్పుడూ బ్యాటర్లకు స్వర్గధామంగా ఉంటుంది. చిన్న బౌండరీలు, ఫ్లాట్ వికెట్ వల్ల ఇక్కడ పరుగుల వరద పారడం ఖాయం. ఆర్సీబీ గతంలో ఇక్కడ 250o పరుగులు కూడా సాధించింది, కాబట్టి ఈరోజు కూడా భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశం ఉంది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, రసిక్ సలామ్, జోష్ హాజిల్‌వుడ్.
ఇంపాక్ట్ ప్లేయర్: సుయాష్ శర్మ
లక్నో సూపర్ జయంట్స్: ఐడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, రిషబ్ పంత్, ఆయుష్ బదోని, నికోలస్ పూరన్, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, జార్జ్ లిండే/అన్రిచ్ నోర్జే, మహమ్మద్ షమీ, అవేష్ ఖాన్, దిగ్వేష్ సింగ్ రాఠీ.
ఇంపాక్ట్ ప్లేయర్: ప్రిన్స్ యాదవ్

## కృతి శెట్టి బ్లాక్ స్ట్రాప్‌లెస్ గౌన్‌లో డ్రీమీ లుక్‌తో స్టన్ చేసింది



# టాప్- 10 హీరోయిన్ల చీర సొగసు



-తక్కువలోనే ఎక్కువ అందం- అన్నట్లుగా ఆకట్టుకున్నారు.ఓవరాల్ గా అగ్ర కథానాయికలందరూ చీరకట్టులో మెరిసిపోతూ ఫ్యాషన్ ప్రియులకు గొప్ప ప్రేరణగా నిలిచారు. ఆధునిక కాలంలో వెస్ట్రన్ దుస్తులకు ఎంత ప్రాధాన్యత ఉన్నా.. పండుగ వేళ చీరకట్టు ఇచ్చే ఆత్మవిశ్వాసం, గౌరవం మరే ఇతర దుస్తుల్లోనూ ఉండదని ఈ భామల ఫోటోలు నిరూపిస్తున్నాయి. ఈ విషు వేడుకల్లో తారల -చీర సొగసు- సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారి పండుగ సంబరాలను రెట్టింపు చేసింది.

## మెరూన్ లెహంగా లుక్



భారతీయ సంప్రదాయంలో చీరకు ఉన్న ప్రాధాన్యత గురించి తెలిసిందే. పండుగ ఏదైనా.. భామలు చీరకడితే ఆ కళే వేరు. 2026 -విషు- పండుగ సందర్భంగా భారతీయ చలనచిత్ర రంగంలోని అగ్ర కథానాయికలు తమ చీరకట్టుతో సౌందర్యాన్ని, మోడ్రన్ స్టైల్ ను మేళవించి సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్నారు. సంప్రదాయ నేత మొదలుకొని .. సింపుల్ ఆర్గంజా వస్త్రాల వరకు తారలు తమ ఫ్యాషన్ ఎంపికలతో పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూర్చారు. మహానటి కీర్తి సురేష్ తన రాయల్ గోల్డ్ చీరలో అచ్చమైన తెలుగింటి ఆడపడుచులా మెరిసిపోతున్నారు. దీనికి స్టేట్‌మెంట్ టెంపుల్ జువెలరీని జోడించి పండుగ కళను ఉట్టిపడేలా చేశారు. అలాగే త్రిష కృష్ణన్ క్రీమ్ అండ్ గోల్డ్ సిల్క్ చీరలో క్లాసిక్ లుక్‌ను ప్రదర్శించగా.. రెడ్ కలర్ బ్లౌజ్ ఆ అందానికి మరింత మెరుగులు దిద్దింది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఆఫ్-వైట్ సిల్క్ చీరలో... జుట్టులో మల్లెపూలతో దేవకన్యలా కనిపిస్తూ విషు పండుగ విశిష్టతను చాటిచెప్పారు.

మరోవైపు నయనతార బంగారు వర్ణం టిష్యూ సిల్క్ చీరలో రాచరికపు హుందాతనాన్ని ఒలకబోయగా... సమంత రూత్ ప్రభు పసుపు - ఆకుపచ్చ రంగుల మేళవింపుతో కూడిన చీరలో దేవకన్యను తలపిస్తున్నారు. పార్వతి ఎరుపు రంగు చీరపై గోల్డెన్ ఫోయిల్ వర్క్‌తో సంప్రదాయ మూలాలను ప్రతిబింబించగా.. అదితి రావు హైదరీ ఊదా రంగు చీర -భారీ ఆభరణాలతో పండుగ వైబ్ ని నింపారు. వీరందరి మేకోవర్స్ సంప్రదాయానికి పట్టాభిషేకం చేసినట్లుగా ఉన్నాయి. ప్రయోగాలకు వేదికగా నిలిచిన రుక్మిణి గ్రీన్-అండ్-పింక్ కాంట్రాస్ట్ చీరలో కట్ అవుట్ బ్లౌజ్‌తో విభిన్నంగా కనిపించగా... సాన్యా మల్హోత్రా బేబీ పింక్ ఆర్గంజా చీరను పర్పుల్ బ్రోకేడ్ బ్లౌజ్‌తో జతచేసి రొమాంటిక్ అండ్ ఫెస్టివ్ లుక్‌ను సృష్టించారు. జాన్వీ కపూర్ హెవీ ఎంబ్రాయిడరీ గోల్డ్ చీరతో తన గ్లామర్‌ను ప్రదర్శిస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలియా భట్ మాత్రం సింపుల్ బ్లూ ప్రింటెడ్ చీరతో

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com